0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

77 విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 272 విశాఖపట్నం, 15 ఆగస్టు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సూర్యుడిపై పరిశోధనలకు ఆదిత్య ఎల్-1



శ్రీహరికోట: అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో స్పీడ్ పెరిగింది.. కీలక ప్రయోగాలతో ఇస్రో బిజీ బిజీగా వుంది.. ఇప్పటిదాకా దేశీయ అవసరాల కోసం వందలాది ఉపగ్రహాలను నింగిలోకి పంపిన ఇస్రో ఇకపై కీలక ప్రయోగాల దిశగా దృష్టి సారించింది. మరోవైపు ఇతర దేశాలకు సంబంధించిన ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశ పెడుతూ భారత్ ఖ్యాతిని పెంచింది. చంద్రయాన్ 3 ప్రయోగం చేపట్టిన ఇస్రో చంద్రుడిపై ల్యాండింగ్ విజయవంతం చేసే ప్రయత్నాలు ఒకవైపు జయగుతుండగా మరో వైపు కీలకమైన ప్రయోగాలపై కూడా సీరియస్ గా దృష్టి పెడుతోంది. 2024 ఫిబ్రవరిలో మరో ప్రయోగం చేపట్టేందుకు ముందస్తు ప్రక్రియ చేపడుతున్న ఇస్రో మరో కీలక ప్రయోగంపై కూడా సీరియస్ గా ఫోకస్ చేస్తోంది.. అదే ఆదిత్య ఎల్-1 ప్రయోగం. ఇది సూర్యుని పై ప్రయోగం కోసం ఇస్రో చేస్తున్న తొలి ప్రయత్నం. ఇప్పటిదాకా చంద్రుడు, అంగారక గ్రహాలపై పరిశోధనలు చేసిన ఇస్రో ప్రపంచ దేశాలు గర్వించే రహస్యాలను బయటపెట్టింది. గతంలో చంద్రుడిపై, అంగారకుడిపై నాసా, రష్యా, చైనా లాంటి దేశాలు అనేక ప్రయోగాలు చేపట్టినా అప్పటి వరకు ప్రపంచానికి తెలియని రహస్యాలను తెలిసేలా చేసింది. అదేవిధంగా సూర్యుడిపై కూడా అనేక దేశాలు ప్రయోగాలు చేపట్టాయి.. కానీ కొత్త విషయాలను కనిపెట్టడమే ఉద్దేశ్యంగా ఇస్రో ఈ ప్రయోగం చేపడుతోంది. చంద్రయాన్ 3 ల్యాండింగ్ అయిన వెంటనే ఈ ప్రయోగం ఉండబోతోంది. ఈ నెల చివర్లో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో PSLV C 57 ద్వారా ఆదిత్య ఎల్-1 ప్రయోగం జరగనుంది. సూర్యుని హెలో కక్ష్యలోకి ఆయస్కాంత క్షేత్రంలో సంభవించే మార్పులు, కరోనియం (కరోనా) లో ఉన్న పదార్థాలు, సూర్యుని నిత్యం జరుగుతున్న డైనమిక్ ప్రక్రియ ను అధ్యయనం చేయడానికి భారత్ చేస్తున్న తొలి ప్రయోగం ఇది.

తరచూ మనం చూస్తున్న సౌర తుఫాన్ సమయంలో అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాలపై పడుతున్న ప్రభావంతో సమాచార వ్యవస్థ పై అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఈ ప్రయోగం ద్వారా పోలో స్పేస్, క్రోమో స్పేయర్ లపై పరిశోధనలు చేసి భూమిపై సూర్యుని వల్ల కలిగే దుష్పరిణామాలకి కారణాలు, పరిష్కారాలు చూపేందుకు అవకాశాలు తెలిసే అవకాశం ఉందంటున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు. ఇందుకోసం తయారు చేసిన ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట చేరుకుంది.. బెంగళూరులోని ఇస్రో సైటెలైట్ సెంటర్ లో ఇస్రో సొంతంగా రూపొందించిన ఉపగ్రహం రోడ్డు మార్గం ద్వారా శ్రీహరికోట చేరుకుంది.. రాకెట్ అనుసంధాన పనులు కూడా మొదలయ్యాయి. చంద్రయాన్ 3 ల్యాండింగ్ పూర్తయ్యాక ఆదిత్య ఎల్ 1 ప్రయోగం మరూ అవుతుంది.. ఇప్పటికైతే ఏర్పాట్లు మాత్రం దాదాపు పూర్తయినట్లే.. ఇక తేదీ మాత్రమే ఖరారు కావాల్సివుంది.

పవన్ కళ్యాణ్‌కు అనకాపల్లి ప్రజల అపూర్వ ఆదరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు అనకాపల్లి నియోజకవర్గంలో సోమవారం అపూర్వమైన స్వాగతం లభించింది. జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. వందలాదిగా బైకులపై జనసేన జండాలను ఎగురవేస్తూ జనసైనికులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా కొత్తూరు కొప్పాక ఉమ్మలాడ జంక్షన్ వద్ద మహిళలు పవన్ కళ్యాణ్ కు మంగళ హారతులు పెట్టారు. అక్కడనుండి జనసైనికులు సమతి కోత్సాహంతో జనసేన జిందాబాద్ కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. జనసేన అనకాపల్లి కార్యాలయం వద్ద పవన్ కళ్యాణ్ ఆగి కొన్ని నిమిషాలు వాహనం పైనుండి ప్రజలకు అభివాదం చేసి ముందుకు సాగారు.

కసింకోట మండలం బయ్యవరం , విస్సన్నపేట భూములను సందర్శించేందుకు వచ్చిన సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గం మారేడుపూడి వద్ద

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజలనుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటిషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు

(మిగతా 2లో)

రుషికొండపై నిర్మాణాలకు పర్మిషన్లు లేవా?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రిషికొండ.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు కుదిపేస్తున్న హాట్ టాపిక్. అంతా ఈ కొండ చుట్టే తిరుగుతోంది. ఒకరు ఇక్కడే అంటే.. మరొకరు అదిగో అలా అంటారా.. ఇదేంటి మీరు చెప్పిందేంటి. అంటూ ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుతున్నారు. ఇది ఈ మధ్య కొత్తగా మొదలైన పొలిటికల్ హీట్ కాదు.. గత రెండు, మూడేళ్లుగా ఇక్కడ జరుగుతున్న రాజకీయ రచ్చ. విశాఖపట్నంలో రిషికొండలో ప్రభుత్వ నిర్మాణాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో రగిలిస్తున్న వేడి అంతా ఇంతాకాదు. మొత్తం ఈ అంశం చుట్టూనే ఉత్తరాంధ్ర సహా, విశాఖ రాజకీయాలు నడుస్తున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరుసగా రెండోసారి రిషికొండను విజిట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోపాటు, ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోశారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపైనే అటు వైసీపీ నుంచికూడా కౌంటర్లు గట్టిగానే పడ్డాయి. ఇది పక్కనపెడితే అసలు రిషికొండ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం ఏ చెప్పిందో ఓ సారి చూద్దాం.. రుషి కొండమీద గతంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ కొన్ని నిర్మాణాలు చేపట్టింది. పర్యాటకులకు ఇక్కడ గదులను రెంట్‌కు ఇచ్చేవారు. వీటి స్థానంలో కొత్త నిర్మాణాలు చేయడానికి రాష్ట్ర పర్యాటక శాఖ కొన్ని అనుమతులు తీసుకుంది.

కేంద్ర అటవీశాఖ నుంచి మార్చి 12, 2021న, అలాగే మే 19, 2021న సీఆర్‌జెడ్ పర్మిషన్‌ను తీసుకుంది. దీని తర్వాతనే స్థానిక ప్రభుత్వ శాఖలు, విభాగాల నుంచి మిగిలిన అనుమతులు తీసుకుంది. ఫైర్ సేఫ్టీ పర్మిషన్, జీవీఎంసీ నుంచి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్, ఏపీ

(మిగతా 2లో)

భక్తుల ప్రాణ రక్షణే మాకు ముఖ్యం.. : తితిదే ఛైర్మన్

తిరుమల: భక్తుల ప్రాణ రక్షణే తమకు ముఖ్యమని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. అలిపిరి కాలినడక మార్గంలో చిరుత సంచారం నేపథ్యంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. కనుమ రహదారుల్లో జంతువులకు ఆహారం పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెట్ల మార్గంలో చెత్త వేసే దుకాణాల యాజమాన్యులపై చర్యలు ఉంటాయన్నారు. 30 మీటర్లు దూరం కనపడేలా మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లతో పాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. మెట్లమార్గంలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుకు తితిదే సిద్ధంగా ఉందని.. ఈ మేరకు అటవీశాఖకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. అయితే, ఏం చేయాలన్నా అటవీశాఖ అంక్షలు కఠినంగా ఉన్నాయన్నారు.

అలాగే మెట్ల మార్గంలో వచ్చే భక్తులను అప్రమత్తం చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. దారిపొడవునా సూచిక బోర్డులు, లఘుచిత్రాలు ప్రదర్శిస్తామన్నారు. 12 ఏళ్లలోపు పిల్లలను కాలినడక మార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతిస్తామని వివరించారు. పెద్దలకు రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖలో సిబ్బంది నియామకానికి అవసరమైన నిధులను తితిదే సమకూరుస్తుందని వివరించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులను కాలినడక మార్గంతో పాటు ఏ దారిలో వచ్చినా అనుమతిస్తామన్నారు.

మరోవైపు తిరుమల నడకదారిలో వైల్డ్ లైఫ్ ఆపుట్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే తెలిపారు. ఇవాళ పట్టుబడిన చిరుత డీఎన్ఏ, రక్తం, వెంట్రుకలు నమూనా సేకరించినట్లు వివరించారు. నమూనా ద్వారా అది మనిషిని తిన్నదా? లేదా? అని నిర్ధారిస్తామన్నారు. ఈ మేరకు నమూనాలను ఐసర్‌కు పంపుతున్నట్లు వివరించారు. నడకదారిలో కంచె ఏర్పాటు

కుదరదని.. దాని వల్ల ఉపయోగం లేదన్నారు. చెట్లను ఎక్కే చిరుత కంచెను సులువుగా దాటగలదన్నారు. ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను తితిదే ఛైర్మన్ కరుణాకరరెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.

మెట్ల మార్గంలో మళ్లీ భయం భయం

తిరుమల అలిపిరి మార్గంలో 7వ మైలు శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం సమీపంలో మూడు రోజుల క్రితం నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి లక్షితను చిరుత బలిబీసుకుంది. దీంతో అలర్తయిన తిరుమల తిరుపతి దేవస్థానం.. నిబ్బందిని మోహరించి పకడ్బంది చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా మెట్ల

(మిగతా 2లో)

మన టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు గుర్తింపు-స్కూళ్లలో మరింతగా కృత్రిమ మేధ

రాష్ట్రంలో విద్యాశాఖ పనితీరుపై సీఎం జగన్ ఇవాళ తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయన ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యలో ఐబీ సిలబస్‌పై చర్చించారు. ప్రపంచస్థాయిలో విద్యాబోధనే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. ముందుగా విస్తృతంగా అధ్యయనం, కసరత్తు చేయాలన్నారు. విద్యార్థుల ప్రయో జనాలు నెరవేర్చేలా, విద్యావ్యవస్థ అవసరాలను, విద్యార్థుల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ అధ్యయనం చేయాలన్నారు.

ఉపాధ్యాయుల సమర్థతను పెంచడం, నజాబుగా బోధనచేసేలా ఏం చేయాలన్న దానిపై చర్చించాలన్నారు.

ఏపీ స్కూళ్లలో ఏబిలో మరిన్ని అంశాలను నేర్చుకునేందుకు ఏలుగా ఇంటర్నేషనల్ అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధ సంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. పైలట్ పద్ధతిలో వివిధ సంస్థల కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఏబిలో క్రియేటర్లుగా మారడం ఎలా అన్నది మరొక ప్రధాన అంశమన్నారు. అందుబాటులో ఉన్న ఏబిని వాడుకుని దాన్ని బోధనలో, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని పెంచుకోవడంలో వినియోగించుకోవాలన్నారు.

ఉన్న సబ్జెక్టులను మరింత మెరుగ్గా నేర్చుకోవడానికి కూడా ఏబిని వినియోగించుకోవాలని సీఎం జగన్ సూచించారు. కొత్త తరహా సబ్జెక్టులను నేర్చుకునేందుకు ఏబిని వినియోగించుకోవాలన్నారు. అధ్యాయకుల కొరత, కంటెంట్ కొరతను నివారించడానికి ఏబి వినియోగపడుతుందన్న సీఎం.. దీనిపై ప్రధానంగా దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పాఠశాల విద్యలో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగైన విద్యా విధానాలు అందాలన్నారు.

ఏపీలో ఒక విద్యార్థి పదోతరగతి సర్టిఫికెట్ తీసుకున్నా, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ తీసుకున్నా వాటికి ప్రపంచంలో ఎక్కడైనా.. విలువైనదిగా ఉండాలన్నదే లక్ష్యమని జగన్ తెలిపారు. శాస్త్ర సాంకేతిక, ఆర్థిక, వ్యాపారం, ఇతర రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను

(మిగతా 2లో)

మురుగు నీరు నిల్వతో అధికంగా దోమల వ్యాప్తి

అపార్ట్మెంట్లున్న చోట వాటికి తగ్గ డ్రైనేజీలు లేవు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దోమలన్నీ విషకీటకాలే.దోమ పుట్టకూడదు.. దోమ కుట్టకూడదు' ఇది ప్రధాన నినాదం. కాని యలమంచిలి పట్టణంలో మటుకు దోమల నివారణ చర్యలను గాలికొదిలేశారు.ఇదిలా ఉండే వార్డులలో ప్రజలు రాత్రి పూట నిద్రకు కరువవుతున్నారు. దీనికి ప్రధాన కారణం దోమల నివారణ కోసం చేపట్టాల్సిన నివారణ చర్యలాంటివి చేపట్టకపోవడమే. పూడికతీతకు నోచుకోని, ఆక్రమణలకు గురైన మురుగు కాలువల్లో వర్షం పడినప్పుడల్లా నీరు నిండి పోయి వీధుల్లో రోడ్లపైకి వచ్చేస్తూ మురికి గుంటలని తలపిస్తున్నాయి. దీనితో పారిశుధ్యం అధ్వానంగా మారుతూ దోమల వ్యాప్తి అధికంగా జరుగుతుంది. పర్యవసానంగా జ్వరాలు,ఇతర రోగాల బారిన పడుతూ నానా అవస్థలను ఎదుర్కోవాల్సిన దుస్థితిలో పట్టణ ప్రజలు జీవిస్తున్నారు. ఈ పరిస్థితులకు కారణం వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడమేనని మేధావులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని సైతం కౌన్సిల్ సమావేశాల్లో పాలకవర్గ సభ్యులు చర్చిస్తున్నప్పటికీ ఫలితాలు మటుకు శూన్యంగానే ఉన్నాయి. సంవత్సరాల తరబడి ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడమే తప్ప ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో రిక్త హస్తాన్ని చూపుతున్నారు.ఇదిలా ఉంటే కొన్ని కాలనీలలో మటుకు అపార్టుమెంట్లు నిర్మించారు తప్ప వాటికి తగ్గ డ్రైనేజీలను మటుకు కనిసం విస్తరణ కూడా చేయకపోవడం

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి

కృష్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినవుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 241 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భక్తుల ప్రాణ రక్షణే మాకు ముఖ్యం.. : తితిదే చైర్మన్

మార్గంలో ఆంక్షలను కూడా విధించింది. అంతేకాకుండా చిరుతను పట్టుకోవాలని బోన్లను సైతం ఏర్పాటు చేసింది. చిన్నారిని బలితీసుకున్న స్పాట్‌లో పాటు మరోచోట బోను ఏర్పాటు చేసింది. తిరుమల అలిపిరి మార్గంలో మళ్లీ హై టెన్షన్ నెలకొంది. రెండు రోజుల నుంచి చిరుత జాడ కోసం సెర్చ్ చేస్తుండగా.. చిరుత చిన్నారిని బలితీసుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోనుకు చిక్కింది. దీంతో టీటీడీతోపాటు ఫారెస్ట్ అధికారులు, భక్తులు ఊపిరిపీల్చుకున్నారు. ఇంకా శేషాచలం అడవుల్లో మరికొన్ని చిరుతలు సంచరిస్తున్నాయని.. వాటిని కూడా పట్టుకోవాలనుకుంటున్న క్రమంలో.. మెట్ల మార్గం సమీపంలో మరోసారి అలజడి మొదలైంది. తిరుమలకొండ నామాలగవి ప్రాంతంలో మరో చిరుత సంచరిస్తూ భక్తుల కంట పడింది. చిరుతను చూసిన భక్తులు భయంతో పరుగు తీశారు. ఇది కనిపించిన మరికాసేపటికే.. మెట్లమార్గంలో ఎలుగుబంటి కూడా కనిపించడం కలకలం రేపింది. చిరుత చిక్కిందని ఊపిరి తీసుకునేలోపే.. చిరుతతోపాటు.. ఎలుగుబంటి ప్రత్యక్షం కావడంతో తిరుమలలో ఆందోళన నెలకొంది. చిరుత, ఎలుగుబంటిని చూసిన భక్తులు అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఫారెస్ట్ అధికారుల బృందం వెంటనే.. చిరుత, ఎలుగుబంటి సంచరించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్నాయి. తిరుమల నడకదారుల్లో వరుస ఘటనలతో భక్తుల్లో ఆందోళన నెలకొంది.

కాగా, తిరుమల మెట్ల మార్గం పరిసరాల్లో మొత్తం మూడు చిరుతలు సంచరిస్తున్నాయని టీటీడీ వెల్లడించింది. వాటిని పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులు, టీటీడీ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల మెట్ల మార్గంలో అంక్షలు కొనసాగుతున్నాయని భక్తులందరూ సహకరించాలని కోరారు. చిరుతలను పట్టుకునేందుకు చర్యలు తీసుకున్నామని.. ఫారెస్ట్ అధికారులకు సహకరిస్తామని టీటీడీ వెల్లడించింది.

మన టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు గుర్తింపు- స్కూళ్లలో మరింతగా కృత్రిమ మేధ

తయారు చేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. గతంలో నాకన్నా ముందు ఒక ప్రభుత్వం ఉండేది కాని, ప్రభుత్వ స్కూళ్లను, విద్యార్థులను గాలికొదిలేసిందన్నారు. మనం వచ్చాక అనేక మార్పులు తీసుకొచ్చి, ప్రపంచంలో అన్ని అవకాశాలు పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు.

సాధారణ ఆలోచనలతో కాకుండా మెరుగైన ఆలోచనలతోనే విద్యార్థులకు ఉజ్జల భవిష్యత్తు అందించే ప్రక్రియ కొనసాగాలని సీఎం జగన్ సూచించారు. నాయకులుగా ఉండే వ్యక్తులు మార్పులను స్వాగతిస్తూ, పేద విద్యార్థులకు మంచి జీవితాన్ని అందించాలన్నారు. సులభంగా నేర్చుకునే విధానాన్ని, విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా, వారిలో సృజనాత్మకత పెంచేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్నారు. అలాగే విద్యావిధానం జాబ్‌ఓరియెంటెడ్‌గా ఉండాలన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న థియరీ జీవితంలో ఏ మేరకు ప్రాక్టికల్‌గా ఉపయోగపడుతుందో ప్రశ్నించేదిగా ప్రశ్నాపత్రాలు ఉండాలని ఆదేశించారు.

విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకూ విద్యావిధానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్గించాలన్నారు.

మురుగు నీరు నిల్వతో అధికంగా దోమల వ్యాప్తి

వలన వాటి నుంచి వచ్చే నీరు కాలువల్లో చేరి ముందుకు కదలకుండా ఉండిపోవడంతో దోమల ఉత్పత్తి ఎక్కువవుతోంది. ఏది ఏమైనప్పటికీ పట్టణంలో పారిశుద్ధ్య సమస్యను ప్రధాన సమస్యగా తీసుకుని పురపాలకులు, అధికారులు చొరవ చూపి ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు దోమల నియంత్రణ కొరకై ప్రత్యేక నివారణకు చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

రుషికొండపై నిర్మాణాలకు పర్మిషన్లు లేవా?

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కూడా పర్యాటక శాఖ పర్మిషన్లు తీసుకుంది. వీటన్నింటి తర్వాత 2021 సెప్టెంబరులో చట్టబద్ధంగా భవనాల నిర్మాణం ప్రారంభం అయినట్లుగా ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

అనుమతించిన దానికన్నా.. తక్కువ స్థలంలోనే?

రిషికొండలో నిర్మాణాలు జరుగుతున్న భూమి ప్రభుత్వ భూమి.. పర్యాటక శాఖకు సంబంధించిన భూమి. ఇక్కడ పర్యాటక శాఖకు 69 ఎకరాల భూమి ఉంది. ఇందులో 9.88 ఎకరాల్లో నిర్మాణాలకోసం ప్రభుత్వానికి అనుమతులు వచ్చాయి. ఇందులో కూడా కడుతున్నది కేవలం 2.7 ఎకరాల లోపలే నిర్మాణాలు చేస్తున్నామని, 7 భవనాలకు పర్మిషన్లు వస్తే, కేవలం 4 భవనాలు మాత్రమే నిర్మిస్తున్నామని, అదికూడా జీ ప్లస్ ఒన్ ఎత్తులోనే అని ఆ అధికారి చెప్పారు.

మరి వివాదం ఎందుకు?

అయితే రిషి కొండలో కడుతున్న నిర్మాణాలన్నీ వేరే అవసరాలకు ఉద్దేశించినవని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అక్కడ సీఎం జగన్ నివాసం కోసమే కడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. కడుతున్నవి ప్రభుత్వ భవనాలే అని.. రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వాడుకుంటే.. ప్రతిపక్షాలకు వచ్చిన ఇబ్బంది ఏంటని అధికారపార్టీ వైసీపీ అంటోంది.

స్వాతంత్ర సమర యోధులను నిత్యం స్మరించుకోవాలి

పాడేరు/హుకుంపేట, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర సమర యోధులను నిత్యం స్మరించు కోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు, సోమవారం హుకుంపేట మండల కేంద్రం లో బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) అరకు పార్లమెంట్ అధ్యక్షంలో నిర్వహించిన తిరంగ యాత్ర కార్యక్రమం లో వారు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు, ముందుగా ప్రభుత్వ ఆశ్రమ బాలుర పాఠశాల నుంచి పలు నినాదాలతో మొదలైన తిరంగ ర్యాలీ మోద కొండమ్మ అమ్మవారి దేవాలయం వరకు నిర్వహించిన అనంతరం అల్లూరి, మన్యం కామయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమర యోధులు, దేశ సరిహద్దుల వద్ద నిత్యం కాపలా ఉండి, శత్రువులతో వీరోచితంగా పోరాడి మరణించిన ఆర్మీ జవాన్ లు నిత్య స్మరణీయులు పేర్కొన్నారు, వారి సేవలను ఈ సందర్భంగా మనం అందరం స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, దేశం లోని ప్రతి పౌరుడు దేశం తనకేమిచ్చిందని అనక, దేశానికి తానేమీ సేవా చేయగలరో ఆ సేవా కార్యక్రమాలు చెయ్యాలని కోరారు, మన దేశ ప్రధాన మంత్రి గా శ్రీ నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశం మరింత శక్తివంతం గా మారిందన్నారు,అభివృద్ధి, సంక్షేమం, దేశ రక్షణే ధ్యేయంగా అయన పనిచేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొట్ట గుళ్లి సింహ చలం నాయుడు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేమ్మెలి కొండ బాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, హుకుంపేట బీజేవైఎం మండల అధ్యక్షులు సిదరి సుధాకర్,బీజేపీ మండల అధ్యక్షులు వంతల గాసన్న, అరకు సోషల్ మీడియా కన్వినర్ సింహ చలం,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాంగి కృష్ణా, పలు ప్రభుత్వ పాఠశాల లవిద్యార్థులు, ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్ రైజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గాజువాక, (విశాఖ సమాచారమ్): సన్‌రైజ్ చిల్డ్రన్స్ క్లినిక్స్ ఆధ్వర్యంలో పేద ప్రజలను ఉద్దేశించి, పేద ప్రజల పిల్లలకు సన్ రైస్ చిల్డ్రన్స్ ఆస్పత్రి అధినేత డాక్టర్ తిరుపతి వాడుతూ పేద బలహీన బడుగు వర్గ ప్రజలను ఉద్దేశించి ఈ ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలియపరిచారు. అలాగే స్థానిక పేద ప్రజల పిల్లలకు పాలు వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలియపరిచారు. పేద ప్రజలను ఉద్దేశించి పలు ప్రదేశాలలో ఉచిత వైద్యంతో పాటు, ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సన్‌రైజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ఆధ్వర్యంలో గాజువాక శాఖ ,సుజాత నగర పొయ్యరాజుపాలెం వద్ద పేద పిల్లలకు, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే పలు పేద పిల్లలకు అవసరమైన వారికి రక్త పరీక్షలతో పాటు పలు టెస్టను ఉచితంగా చేసినట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరములో డాక్టర్ డి. సురేష్, చిన్న పిల్లల వైద్య నిపుణులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"జగనన్న కు చెబుదాం"కు 80 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని, "జగనన్నకు చెబుదాం"కు 80 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం (స్పందన)" కార్యక్రమంలో కమిషనర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 10, మూడవ జోన్ కు 19, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 8, ఆరవ జోనుకు 13, ఎనిమిదవ జోన్ కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదుల, మొత్తము 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 2, రెవెన్యూ కు 6, పబ్లిక్ హెల్త్ కు 8, టౌన్ ప్లానింగ్ కు 36, ఇంజనీరింగ్ కు 18, యుసిడి కు 10 ఫిర్యాదులు వచ్చాయి, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో.... తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్,డిడి(హార్బర్కల్చర్) దామోదర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజనీర్లు కెవివిన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాస, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు సర్వం సిద్ధం

పాడేరు, (విశాఖ సమాచారమ్): స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఉన్నత పాటశాల మైదానం పండ్రాగస్ట్ వేడుకులకు సిద్ధం అయింది. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, ఐ టి, పరిశ్రమలు శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిధి గా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 09.00 గంటలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ, అనంతరం పెరేడ్ మరియు గౌరవ వందనం స్వీకరిస్తారని, అనంతరం ఇంచార్జ్ మంత్రివర్యుల సందేశం ఉంటుందని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులకుసత్కారం నిర్వహిస్తారని, అనతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా ప్రగతి ప్రస్పుటించే విధంగా పలు శాఖల శకటాల ప్రదర్శన, స్టాల్స్ సందర్శన ఉంటుందన్నారు. వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన, అంకిత భావంతో విధులు నిర్వర్తించిన వివిధ కేటగిరీల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహూకరిస్తారని తెలిపారు.

సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ బ్రాండ్ ప్రచారకర్తగా 'కింగ్ ఆఫ్‌ఫాంటసీ ' షారుఖ్ ఖాన్

ఇండియా, (విశాఖ సమాచారమ్): ఐటిసి యొక్క సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ బ్రాండ్ యొక్క సూతన ప్రచారకర్తగా 'కింగ్ ఆఫ్ ఫాంటసీ' షారుఖ్ ఖాన్ ను ఎంచుకోవటం ద్వారా అద్భుతమైన సరికొత్త ప్రయాణానికి నాంది పలికినట్లు వెల్లడించింది.

సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ వినియోగదారులతో లోతైన అనుబంధాన్ని ఏర్పరచుకునే లక్ష్యంతో 'సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ - హర్ దిల్ కి ఫాంటసీ' అనే తమ పునరుద్ధరించిన బ్రాండ్ ప్రతిపాదనను పరిచయం చేసింది. ఈ వినూత్న భావన మన దైనందిన జీవితంలో ఫాంటసీ కావాలనే మన విశ్వవ్యాప్త కోరిక నుండి ఉద్భవించింది. ఈ కొత్త ఉద్దేశ్యంతో , బ్రాండ్ వైవిధ్యమైన వినియోగదారు విభాగాలలో ప్రతిధ్వనించాలని కోరుకుంటుంది, ఎప్పుడైనా ఎక్కడైనా ఫాంటసీ యొక్క వ్యక్తిగత అనుభవాలను ప్రోత్సహిస్తుంది. లక్షలాది మంది అభిమానులచే ప్రేమించబడిన షా రుఖ్ ఖాన్ నిజంగా ప్రతి భారతీయుడి ఫాంటసీకి ప్రాతినిధ్యం వహిస్తాడు.

పంచాంగం

మంగళవారం 15-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : బ. చతుర్దశి ఉ. 11.35
నక్షత్రం : పుష్యమి ప. 02.19
వర్జ్యం : తె. 04.28 ల 05.48

పేద మహిళలకు రోటరీ ఎలైట్ కుట్టు మిషన్లు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోటరీ ఎలైట్ సంస్థ వారు శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు ఆర్థిక ఉపాధి నిమిత్తం, 7 కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ నాయకుడు. ద్రోణం రాజు. శ్రీవాత్సవ్ పాల్గొని మిషన్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఉన్న వారందరు పేద వారే, వారికి ఆర్థికంగా సహాయం అందించిన ఉద్దేశంతో, వివేకానంద సంస్థ వారి ద్వారా ఈ సేవలను అందిస్తున్నాం అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా రోటరీ ఎలైట్ వారు మాట్లాడుతూ, పేద మహిళ జీవనోపాధి , నిమిత్తం వారి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి , ఈ కుట్టు మిషన్లను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఎలైట్ Treasurer రాథోడ్, ప్రెసిడెంట్- T.దుర్గారావు, వెంకటరెడ్డి, సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

నా భూమి నా దేశంలో భాగంగా శిలాఫలకాలు ఆవిష్కరణ



యలమంచిలి, (విశాఖ సమావారమ్): కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుసరించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం నాడు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో కార్యక్రమంలో భాగంగా నా భూమి-నా దేశం, నా మట్టి నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే సందేశంతో ఎంపీడీఓ కె.ఎస్.కొండలరావు ఆధ్వర్యంలో శిలాఫలకాలను ఆవిష్కరించారు. తదుపరి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలను వినిపిస్తూ ప్రతిజ్ఞ చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

సంతానం లేని జంటలకు అసాధారణమైన చికిత్స, అత్యుత్తమ సంరక్షణలో ఒయాసిస్ ఫెర్టిలిటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సంతానం లేని జంటలకు అసాధారణమైన చికిత్స, అత్యుత్తమ సంరక్షణ అందించడంలో విశాఖపట్నంలోని ఒయాసిస్ ఫెర్టిలిటీ ముందుందని ఒయాసిస్ ఫెర్టిలిటి క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ రాధిక పొట్లూరి తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ ఐదో వార్షికోత్సవాన్ని నగరంలోని వాల్తేరు అఫ్ ల్యాండ్స్ లో గల ఆసుపత్రిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంధ్యత్వం ఇప్పటికీ హుష్ హుష్ టాపిక్‌గా మిగిలిపోయిందన్నారు.

అయితే, సరైన సమయంలో సరైన చొరవ అవసరమన్నారు. పునరుత్పత్తి వైద్యం రంగంలో అద్భుతమైన పురోగతి ఉందన్నారు. సంతానోత్పత్తిలో ఇబ్బంది పడుతున్న జంటలు పిల్లలను కలిగి ఉండటానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు.

చికిత్స అవసరం చేస్తే ఫలితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చెప్పారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రముఖ సంతానోత్పత్తి కేంద్రాలలో ఒకటన్నారు. అధిక విజయాలు, అత్యుత్తమ చికిత్స, అసాధారణమైన అందిస్తుందన్నారు. ఇది అనేక కుటుంబాలకు తల్లిదండ్రుల తాలూకా ఆనందాన్ని తీసుకురావడంలో అచంచలమైన నిబద్ధత, అంకితభావం, నైపుణ్యంతో ముందుకు వెళ్తుందన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 15-08-2023

భక్తి -ప్రేమ

భగవంతుడి పట్ల ప్రదర్శించే ప్రేమను భక్తి అంటాం. భగవంతుని హృదయపూర్వకంగా ప్రేమించాలనుకొనే ఆశ సాకారం కానపుడు భక్తుణ్ణి నిరుత్సాహం ఆవహిస్తుంది. ఎదుటి వ్యక్తిని పవిత్రంగా ప్రేమించగలిగే హృదయం ఉంటే చాలు. సభక్తికంగా, సంతృప్తికరంగా భగవంతుని కూడా ప్రేమించడంలో కృతకృత్యులం కావచ్చు. విషయ వస్తుజాలంపై ఉండే ప్రేమను పవిత్రీకరించి భగవంతుడి పైకి మరల్చినప్పుడు ఆయనకు ఆ ప్రేమ ప్రతిపాత్రమవుతుంది. ఆయన అనుగ్రహ భాగ్యం అమృతధారగా తప్పక చేతికందుతుంది.

లోకాన్నంతా భగవన్మయంగా భావించి ప్రేమను పంచగలిగే వ్యక్తిత్వాన్ని నిజభక్తుడు సాధన చేస్తాడు. దైవాన్ని తోడుసీడగా భావిస్తాడు. తల్లిదండ్రులు, సోదరీసోదరులు, స్నేహితులు, సన్నిహితులు- ఇలా అందరూ భగవంతుడి ప్రతిరూపాలే అన్న స్పృహ ఇరుగుపొరుగువారిని అదే స్ఫూర్తితో దర్శించగల అవకాశం కల్పిస్తుంది. ఆ చేతన భక్తుణ్ణి దైవానికి దగ్గర చేస్తుంది.

కొందరు సాధకుల లక్ష్యం స్వర్గం కావచ్చు. మరికొందరు మోక్షాన్ని కోరుకోవచ్చు. లౌకిక సుఖాలను స్వర్గంగా, లౌకిక బంధనాల నుంచి విముక్తిని మోక్షంగా భావించడం సాధారణంగా జరిగే విషయం. పారమార్థిక పరిభాషలోని స్వర్గమోక్షాలు లభించాలంటే వాటికోసం అవిరళ కృషి, అచంచల విశ్వాసం, అవిశ్రాంత సాధన సాగించవలసి ఉంటుంది. మరణానంతరం లభించగల స్వర్గ సుఖాలు, మోక్షంపై ఆకాంక్షవల్ల అవి ప్రసాదించగల దైవంపై విశ్వాసం బలోపేతమవుతుంది. విశ్వాసం ప్రవర్ధమానమైతే శాంతి, ఆనందాలు క్రమక్రమంగా చేరువవుతాయి. నిజానికి శాంతి, ఆనందాలే స్వర్గమోక్ష ధామాలకు స్వాగత తోరణాలు.

ప్రతి సాధకుడికీ ఆత్మోన్నతి లక్ష్యం కావాలి. ఆ లక్ష్యం అధ్యాత్మిక పరిణతి, వికాసానికి దోహదకారి అవుతుంది. భక్తి వికసించిన మహనీయుడికి భగవంతుడే తోడు-నీడ, సర్వస్వం అవుతాడు. జీవన నౌకను ఒడుదొడుకులు లేకుండా ముందుకు సాగించమని భక్తుడు తన దైవానికి నివేదించుకొనే భాష మంత్ర సదృశమవుతుంది. ప్రేమాస్పదులు కాశ్వతంగా ఎడమైనప్పుడు కలిగే బాధ వర్ణనాతీతం. ఆ బాధ ముల్లె హృదయాన్ని గుచ్చుతుంది. భగద్విశ్వాసమనే కవచం హృదయానికి తొడిగినప్పుడు సాధకుణ్ణి ఏ బాధా బాధించదు. అన్ని దైవమే అని నమ్మిన సాధకుడు భగవంతుడి సర్వవ్యాపకత్వాన్ని, సర్వకర్తృత్వాన్నీ విశ్వసించినట్లే! ముక్కుతాడు వేసి పగ్గాలు పట్టుకున్న రైతు కనుసన్నల్లో సేద్యపు గిత్తలు నడచినట్టు, స్వీయనియమాల నియంత్రణా వలయంలో భక్తియాత్ర సాగించినప్పుడు- భక్తుడు గమ్యం నుంచి వైదొలగే ప్రమాదం ఉండదు.

రక్షించే దైవం తప్పులను సరిదిద్దే బాధ్యతనూ తీసుకుంటాడు. దైవం దుష్టశక్తణే కాక భక్తులను సన్మార్గంలో నడిపించడానికి వలసిన దండనా చేస్తాడు. ఆ ప్రభావంగ భక్తుడి హృదయం వ్యాకులపడవచ్చు. శరీరం గాయపడవచ్చు. మనసు సంకట పడవచ్చు. అంతా తన మంచికే అని భక్తుడు త్రికరణ శుద్ధిగా విశ్వసించినప్పుడు ఆతడికి మేలే జరుగుతుంది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నం. WAT-TRS-OT-07-2023-24

ప్రదేశముతో పాటు పని పేరు : ఎలక్ట్రిక్ లోకో షెడ్ / విశాఖపట్నం వద్ద WAG9H ఎలక్ట్రిక్ లోకో మోటిక్స్ కొరకు సింక్రోనైజ్డ్ బ్రేక్ రిగ్గింగ్‌కు TBU / PBU యొక్క మార్పు / ఏనరణ.

టెండరు విలువ (మొత్తం) 93,43,669.92.

బయానా (ఇఎమ్‌డి) 1,86,900/- పని పూర్తి చేయవలసిన: 8వ నుండి 6,నవం (12 నెలలు)

టెండరు మూలించు తేది మరియు సమయం: 31.08.2023వ 1500 గం.లకు

ఈ టెండర్స్ మాన్యువల్ ఆధారు స్వీకరించబడవు, మరియు రాష్ట్ర మాన్యువల్ ఆధారు బదిలీలు లేకుండా తిరస్కరించబడును.

పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం పబ్లిషర్ http://www.ireps.gov.in లో లభ్యమవు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRS)/ విశాఖపట్నం

PR-446/O/23-24

అనకాపల్లిలో హోమ్ మినిస్టర్ కు స్వాగతం పలికిన అధికారులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు మన్యం జిల్లా పార్వతీపురం వెళుతూ అనకాపల్లి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక విజయ రెసిడెన్సీలో మంత్రి వనితకు అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అలాగే అనకాపల్లి జిల్లా ఎస్పీ కే మురళీకృష్ణ అమెకు మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఆర్ పోలీసులు నుండి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

సేవా గుణం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాధవధారలో పారిపిరెడ్డి రాము ఆర్.ఎం.పి. డాక్టర్‌గా కరోనా సమయం నుంచి ప్రజలకు ఎంతగానో సేవ చేస్తూ ప్రజల మన్ననలను పొందారు. అందుకుగాను బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సత్కారం చేశారు.

బెంచ్ ప్రెస్ 2023 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : అండి బోయిన లక్ష్మి

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ ఎపి స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2023 సెకండ్ ఏపీ స్టేట్ డెడ్ లెఫ్ట్ ఛాంపియన్షిప్ 2023 పోటీలను అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు భాస్కర్ రావు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూఈ కార్యక్రమానికి విశాఖపట్నం, విజయనగరం శ్రీకాకుళం కాకినాడ నంద్యాల కర్నూలు గుంటూరు వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు ఈ ఫోటోలో పాల్గొన్నట్లు తెలియపరిచారు. ఈ పోటీలలో సబ్ జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ క్యాటగిరి లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. స్టేట్ లెవెల్ లో గెలుపొందిన వారిని నేషనల్ లెవెల్ కి సెలెక్ట్ చేస్తారని తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో వి అప్పారావు ,రాంబాబు ',ఆదినారాయణ ,అప్పలరాజు శ్రీనివాస్ ,రామలక్ష్మణ ,దొర వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు యలమంచిలి మున్సిపాలిటి 14వ వార్డులో పర్యటించినప్పుడు ఆ వార్డు ప్రజలు పూర్లసాయి కాలేజ పక్క రోడ్డులో ఉన్న కాలువకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అభ్యర్థించడంతో ఎమ్మెల్యే స్పందించి రూ.10 లక్షల రూపాయల కేటాయించినట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్య తెలిపారు. ఆ కల్వర్టు నిర్మాణానికి సంబంధించి సోమవారం నాడు మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆరేపు గుప్తా,బెజవాడ నాగేశ్వరరావులు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు.కాగా ఆగష్టు నెలాఖరుకు నిర్మాణ పనులు పూర్తవుతుందని తెలియజేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విజయనగరం: స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ వేడుకలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. ఈవేడుకలను నిర్వహించే పెరేడ్ గ్రౌండ్‌ను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం సాయంత్రం పరిశీలించారు. వేదికను, మైదానాన్ని, స్టాల్స్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా పంచాయితీ, గ్రామీణాభివృద్ధి సంస్థ, మత్స్యశాఖ, ఉద్యాన శాఖ, సర్వే మరియు భూ రికార్డుల శాఖ, చేనేత జౌళిశాఖ, జిల్లా వైపుణ్యాభివృద్ధి శాఖ, వైద్యారోగ్యశాఖ, వైద్యారోగ్యశాఖ, పశు సంవర్ధకశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ, సెట్విజ్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శకటాలను వాటికి కేటాయించిన నంబర్ల ప్రకారం

నడిపించాలని, అత్యుత్తమంగా ఉన్న వాటికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. పెరేడ్ గ్రౌండ్‌లో వేడుకల అనంతరం శకటాలను ప్రజల సందర్శనార్థం, విజయనగరం పట్టణంలోని పెరేడ్ గ్రౌండ్ నుంచి మయూరి జంక్షన్ మీదుగా బాలాజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. వర్షం పడితే మైదానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. వచ్చిన అతిథులతోపాటుగా సామాన్య ప్రజలకు కూడా కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యవసాయ, ఉద్యాన, జౌళి, పట్టుపరిశ్రమ శాఖలు సంయుక్తంగా, గ్రామీణాభివృద్ధిశాఖ, నీటి యాజమాన్య సంస్థ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, ఎపిఎంఎస్ఐడిసి, గ్రామీణ నీటిసరఫరా, గృహనిర్మాణశాఖ ఆర్‌డిఓ విజయనగరం, మహిళా శిశు సంక్షేమశాఖ, అటవీశాఖ, విద్యుత్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్, జిల్లా పోలీసు, అగ్నిమాపక శాఖలు శకటాల ప్రదర్శన నిర్వహిస్తాయని కలెక్టర్‌కు తెలిపారు.

జిల్లా ఎస్పీ దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివిణాగ్, డీఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఎస్‌డిసిలు బి.సుదర్శనదొర, డి.వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములనాయుడు, తాశిల్దార్ కోరాడ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రకోట నుండి స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని ఉదయం 6.15 గంటల నుంచి దూరదర్శన్ నెట్‌వర్క్‌లో చూడండి.

మీ తిండిలో పౌష్టికత ఎంత వరకు ఉంది?

ప్రతి మనిషికి చాలా అవసరమైనది, అత్యంత ముఖ్యమైనది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, మెరుగుపరచుకోవడంలో ఆహారానిదే కీలక పాత్ర. వ్యాయామం ఎంత చేసినప్పటికీ సరైన ఆహారం తీసుకోకపోతే అనారోగ్య సమస్యలు వస్తాయి. ఆరోగ్యం విషయానికి వస్తే చాలా మంది వైద్య నిపుణులు చెప్పే మాట తెలుపు రంగు ఆహారాలకు దూరంగా ఉండాలని. తెల్లని రంగు ఆహారాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల కంటే అనార్థాలే ఎక్కువ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

కొన్ని రకాల వైట్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల క్యాన్సర్, రక్తపోటు, ఎముక ఆరోగ్యం క్షీణించడం, ఎక్కువ కేలరీల వల్ల బరువు పెరగడం, డయాబెటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది.

పాశ్చరైజ్డ్ ఆవు పాలు: పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల పాలు ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. కానీ పాలలోని పోషకాలు తొలగిపోతాయి. పాలలోని ఎంజైమ్‌లు, విటమిన్ ఏ, బి 12, సి లు తొలగిపోతాయి. ఈ ప్రక్రియ వల్ల హార్మోన్లు, యాంటీబయోటిక్‌లు పాలలో చేరుతాయి. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల పచ్చి పాలలో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా నశించిపోతుంది. సహజ ఎంజైమ్‌లను చంపుతుంది. ఫాస్ఫేటేస్‌ను నాశనం చేస్తుంది. పిల్లల్లో పెరుగుదలపై ప్రభావం చూపిస్తుంది.

రిఫైన్డ్ రైస్: బియ్యాన్ని శుద్ధి చేసే ప్రక్రియ వల్ల బియ్యంపై ఉండే పొర తొలగిపోతుంది. దీని వల్ల బియ్యంపై ఉండే పోషకాలు తొలగిపోతాయి. రిఫైన్డ్ ప్రక్రి యతో కేవలం ఎండోస్పెర్మ్ మాత్రమే మిగిలి పోతుంది. ఇందులో అధిక మొత్తంలో స్టార్చ్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర, గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది.

రిఫైన్డ్ షుగర్: చక్కెరలో అధిక మొత్తంలో కేలరీలు ఉంటాయి. చక్కెరలో పోషకాలేవీ ఉండవు. క్యాన్సర్, టైప్-2 డయాబెటిస్, బరువు పెరగడం, కాలేయ వ్యాధులు వంటి అనేక రకాల వ్యాధులకు చక్కెర దోహదం చేస్తుంది. చక్కెర ఫ్రక్టోజ్, గ్లూకోజ్‌గా మారుతుంది. ఫ్రక్టోజ్ కాలేయంలో కొవ్వుగా మారుతుంది. ఇది ఇన్సులిన్ పనితీరుపై హానికరమైన ప్రభావం చూపిస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్‌కు దారితీస్తుంది.

రిఫైన్డ్ సాల్ట్: ఉప్పు అధికంగా తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. బీపీ పెరిగి గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. ఉప్పులో ఉండే అయోడిన్ శరీరానికి కావాల్సిన పోషకం. అయితే ఆ ఉప్పును శుద్ధి చేయడం వల్ల అయోడిన్ తొలగిపోయి కేవలం ఉప్పు మాత్రమే మిగిలిపోతుంది. అలాంటి ఉప్పు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయి.

మైదా: మైదా పిండిని వైట్ పాయిజన్‌గా పిలుస్తారు పోషకాహార నిపుణులు. బ్రెడ్లు తయారు చేయడంలో, ఫాస్ట్ ఫుడ్స్‌లో, ఇంకా చాలా ఉత్పత్తుల్లో మైదాను వాడతారు. గోధుమను రిఫైన్డ్ చేయడం వల్ల అందులోని ఎండోస్పెర్మ్ తొలగిపోయి కేవలం సాధారణ పిండి పదార్థం మిగిలిపోతుంది. ఇందులో ఎలాంటి పోషకాలూ ఉండవు.

గుండెల్లో మంటే కదా అని అలక్ష్యం చేయవద్దు

చాలా మందికి గుండెల్లో మంట వచ్చినప్పుడు, అది గుండెపోటుకు లక్షణమని వారు అనుమానిస్తారు. మీకు గుండెల్లో మంట ఉన్నప్పుడు మీరు డాక్టర్‌ని కలవాలి, అది ఏదైనా తీవ్రమైనది కావచ్చు? కాబట్టి చాలా మందికి ఛాతీ నొప్పి నిజంగా గుండెపోటు యొక్క లక్షణమా అని గుర్తించడం కష్టం.

కొంతమంది గుండెల్లో మంటను నిర్లక్ష్యం చేయవచ్చు. కాబట్టి గుండెల్లో మంట మరియు ఛాతీ నొప్పి మధ్య తేడా ఏమిటి? మీరు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలో ఇక్కడ సమాచారం ఉంది.

గుండెల్లో మంట మరియు గుండెపోటు యొక్క లక్షణాలు ఎలా సమానంగా ఉంటాయి? గుండెల్లో మంట మరియు గుండెపోటు కొన్నిసార్లు ఒకే విధంగా ఉండవచ్చు. అనుభవజ్ఞుడైన వైద్యుడు కూడా మీ వైద్య చరిత్ర మరియు శారీరక పరీక్ష నుండి వ్యత్యాసాన్ని చెప్పలేరు. అందుకే ఛాతీలో నొప్పి వచ్చిందని అనుపక్షికి వెళ్తే గుండెపోటు వచ్చిందో లేదో డాక్టర్ చెక్ చేస్తారు.

మీకు నిరంతరం ఛాతీ నొప్పి ఉంటే మరియు అది గుండెల్లో మంట అని మీకు ఖచ్చితంగా తెలియకపోతే, వెంటనే మెడికల్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. కొన్నిసార్లు ఛాతీ నొప్పి కొంత సమయం తర్వాత తగ్గుతుంది, కానీ అనుపక్షికి వెళ్లకుండా ఉండకూడదు. ఎందుకంటే గుండెల్లో మంట మరియు ఛాతీ నొప్పి రెండూ కూడా కొంత సమయం తర్వాత ఆగిపోతాయి.

గుండెల్లో మంట అనేది గుండెల్లో మంట సమస్య లేదా జీర్ణ యాసిడ్ మీ అన్నవాహిక ద్వారా మింగిన ఆహారాన్ని తీసుకు వెళుతున్నప్పుడు ట్యూబ్ పైకి కదలడం వల్ల కలిగే నిజమైన నొప్పి.

గుండెల్లో మంట యొక్క లక్షణాలు: ఛాతీలో మంట కూడా పొత్తికడుపు పైభాగంలో ఉంటుంది. సాధారణంగా తిన్న తర్వాత లేదా పడుకున్నప్పుడు లేదా వంగి ఉన్నప్పుడు సంభవిస్తుంది. గుండెల్లో మంట మిమ్మల్ని నిద్ర నుండి మేల్కొల్పుతుంది, ముఖ్యంగా మీరు నిద్రిస్తున్నప్పుడు. ఇది సాధారణంగా యాంటాసిడ్ ద్వారా ఉపశమనం పొందవచ్చు. మీరు నిద్రిస్తున్నప్పుడు మీ నోటిలో పుల్లని రుచి ఉండవచ్చు. మీరు మీ గొంతు వెనుక భాగంలో కొంత మంటగా కూడా అనిపించవచ్చు

గుండెల్లో మంట కంటే గుండెపోటు యొక్క లక్షణాలు ఏమిటి? గుండెపోటులో ఆకస్మిక, అణిచివేసే ఛాతీ నొప్పి మరియు శ్వాసలోపం, తరచుగా శ్రమ వల్ల కలుగుతుంది. అయితే, చాలా గుండెజబ్బులు అలా జరగవు. గుండెపోటు యొక్క సంకేతాలు మరియు లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి చాలా భిన్నంగా ఉంటాయి. గుండెల్లో మంట కూడా కొన్నిసార్లు గుండెపోటుకు లక్షణం కావచ్చు. గుండెపోటుకు ప్రధాన లక్షణాలు. గుండెపోటు వల్ల ఒత్తిడి, బిగుతు, ఛాతీలో నొప్పి, లేదా మీ ఛాతీ లేదా చేతుల్లో నలిగిన అనుభూతి లేదా నొప్పి మీ మెడ, దవడ లేదా వీపుకు వ్యాపించవచ్చు. వికారం, అజీర్ణం, గుండెల్లో మంట లేదా కడుపు నొప్పి, శ్వాస ఆడకపోవుట, చల్లని చెమట, అలసట, తలతిరగడం లేదా ఆకస్మికంగా తల తిరగడం పురుషులు మరియు స్త్రీలలో గుండెపోటు యొక్క సాధారణ లక్షణం ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం. కానీ దవడ లేదా వెన్నునొప్పి, ఊపిరి ఆడకపోవడం మరియు వికారం లేదా వాంతులు వంటి కొన్ని లక్షణాలను పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా ఎదుర్కొంటారు. అధిక రక్తపోటు, మధుమేహం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండె సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ధూమపానం మరియు అధిక బరువు ఇతర ప్రమాద కారకాలు.

జీర్ణ లక్షణాలు ఛాతీ నొప్పికి కారణం కాగలవా? మీ అన్నవాహికలో కండరాల నొప్పులు గుండెపోటుకు సమానమైన ఛాతీ నొప్పికి కారణమవుతాయి. పిత్తాశయం మీద ఒత్తిడి వల్ల వచ్చే నొప్పి మీ ఛాతీకి ప్రసరిస్తుంది. పిత్తాశయ వ్యాధితో కూడా, మీరు ఎగువ మధ్య లేదా ఎగువ కుడి ఉదరంలో వికారం మరియు తీవ్రమైన, స్థిరమైన నొప్పిని గమనించవచ్చు.

గుండెల్లో మంట, ముఖ్యంగా కొవ్వుతో కూడిన భోజనం తిన్న తర్వాత, గుండెల్లో మంటను కలిగించవచ్చు మరియు నొప్పి మీ భుజాలు, మెడ లేదా చేతులకు వ్యాపిస్తుంది. మీకు ఖచ్చితంగా తెలియకపోతే, సందేహం వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదించడానికి వెనుకాడకూడదు. ఎందుకంటే ప్రమాదం పెరగక ముందే వైద్యుడికి చూపించడం మంచిది.

హోమ్ మేడ్ స్క్రబ్ ఉపయోగించండి

కొంత మందికి ఏ సీజన్లో అయినా సరే చర్మం పొడిగా మారుతుంది. దీనికి ప్రధాన కారణం వేడి నీరు. కానీ మీరు మీ చర్మాన్ని మృదువుగా మరియు కాంతివంతంగా ఉంచుకోవాలనుకుంటే, మీ ముఖాన్ని స్క్రబ్ చేయడం మీకు మంచి ఎంపిక. స్క్రబ్బింగ్‌మీ చర్మంలో పేరుకుపోయిన దుమ్మును శుభ్రపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు మార్కెట్ యొక్క చర్మ సంరక్షణ ఉత్పత్తులకు బదులుగా ఇంట్లో తయారుచేసిన స్క్రబ్‌ను ఉపయోగించవచ్చు.

రోజ్ మరియు వోట్ స్క్రబ్: రోజ్ మీ జుట్టుతో పాటు చర్మాన్ని చురుకుగా మార్చడంలో సహాయపడుతుంది. శీతాకాలంలో, గులాబీ మరియు ఓట్ స్క్రబ్‌తో మీ ముఖం కోల్పోయిన మెరుపును తిరిగి పొందవచ్చు. మరియు మీరు గులాబీలా మెరిసే చర్మాన్ని కూడా పొందవచ్చు. ఓట్ మరియు రోజ్ స్క్రబ్ చేయడానికి, గులాబీ రేకులను విడగొట్టి, వాటిని బాగా రుబ్బుకోవాలి. ఇప్పుడు దానికి గ్రైండ్ చేసిన ఓట్స్ జోడించండి. ఇప్పుడు ఈ మిశ్రమానికి రోజ్ వాటర్ కలపండి. మీ రోజ్ స్క్రబ్ సిద్ధంగా ఉంది. దీన్ని మీ ముఖంపై పూయండి మరియు గులాబీ లాంటి మెరుపును పొందండి.

బొప్పాయి మరియు పైనాపిల్ స్క్రబ్: పండ్లతో మన సంబంధం చాలా కాలం వెనక్కి వెళుతుంది. పండ్లు మన ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా చాలా మేలు చేస్తాయి. చర్మం దుమ్ము మరియు టానింగ్‌ను తొలగించడంలో కూడా పండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీరు మీ ముఖానికి బొప్పాయి మరియు పైనాపిల్ స్క్రబ్ కూడా సిద్ధం చేసుకోవచ్చు. దీన్ని తయారు చేసేందుకు ముందుగా బొప్పాయి, పైనాపిల్‌లను సమపాళ్లలో తీసుకుని బాగా రుబ్బుకోవాలి. దీని తరువాత, తేనెతో పాటు ఒక టేబుల్ స్పూన్ పొడి చక్కెర జోడించండి. మీ స్క్రబ్ దరఖాస్తు చేయడానికి సిద్ధంగా ఉంది. తేలికపాటి చేతులతో మీ ముఖాన్ని మసాజ్ చేయండి.

ఓట్మీల్, కొబ్బరి మరియు పాలు: కొబ్బరి మరియు పాలు రెండూ మీ చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఇది చర్మం నుండి మురికిని తొలగించడంతో పాటు, మీ చర్మాన్ని తేమగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడం చాలా సులభం. స్క్రబ్ చేయడానికి, ముందుగా ఒక గిన్నెలో గ్రౌండ్ వోట్మీల్ తీసుకోండి. తర్వాత దానికి కొన్ని చుక్కల కొబ్బరి నూనె, పాలు కలపండి. మీ ఫేస్ స్క్రబ్ అప్లై చేయడానికి సిద్ధంగా ఉంది. తేలికపాటి చేతులతో మీ ముఖంపై స్క్రబ్ చేయండి. మరియు కొద్దిసేపటి తర్వాత మీ ముఖాన్ని శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి.

స్ట్రాబెర్రీ మరియు కలబంద స్క్రబ్: స్ట్రాబెర్రీలు మీ చర్మానికి అంతే రుచిగా ఉంటాయి. స్ట్రాబెర్రీలు ముఖంగా మొటిమల బారినపడే చర్మానికి మేలు చేస్తాయి. దీని స్క్రబ్ తయారు చేయడం కూడా చాలా సులభం. దీన్ని తయారు చేయడానికి, ఒక గిన్నెలో స్ట్రాబెర్రీలను మెత్తగా చేయాలి. ఇప్పుడు దానికి 2 టీస్పూన్ల బాదం నూనెతో పాటు 1 టేబుల్ స్పూన్ పొడి చక్కెరను జోడించండి. మీ స్క్రబ్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉంది.

ఇండోర్ మొక్కలతో దోమలకు బైబై

వర్షాకాలంలో దోమలు గణనీయంగా పెరుగుతాయి. దీనికి కారణం ఈ సీజన్‌లో గుంతల్లో నీరు నిల్వ ఉండడమే. అంతేకాదు మురికి నీరు ఒకచోట నుండి మరొక ప్రదేశానికి పారుతూనే ఉంటుంది. ఈ కారణాల వలన ఈ సీజన్‌లో దోమలు వృద్ధి చెందుతాయి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు కూడా గణనీయంగా పెరుగుతుంది. కనుక వర్షాకాలంలో దోమల వృద్ధి చెందకుండా మన చుట్టూ ఉండే వాతావరణాన్ని శుభ్రపరి చేందుకు కొన్ని మొక్కలను పెంచుకో వచ్చు. ఈ మొక్కలను బాల్కనీలో లేదా, గార్డెన్‌లో పెంచుకోవడం వలన ఇంట్లోకి దోమలు రాకుండా చాలా వరకు సహాయ పడతాయి.

వేప: వేపను పురుగు మందుగా పరిగణిస్తారు. గత కొన్ని ఏళ్ల క్రితం వరకూ దోమలు, క్రిమికీటకాదులను తరిమి కొట్టడానికి వేప ఆకులను కాల్చి పొగబెట్టేవారు. అంతేకాదు వేపనూనెను కూడా ఉపయోగిస్తారు. ఇంట్లోకి దోమలు రాకుండా ఉండాలంటే డోర్ లేదా బాల్కనీలో వేప మొక్కను నాటండి. ఇంట్లో స్థలం సమస్య ఉంటే. ఇప్పుడు బోన్సాయ్ వంటి వేప మొక్కలు లభిస్తున్నాయి.

నిమ్మగడ్డి: ఈ మొక్క దోమలను తరిమికొట్టడానికి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నమ్మకం. ఈ నిమ్మగడ్డి నూనెను దోమల నివారణ క్రీములు, రిపెల్లెంట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్క డెంగ్యూని వ్యాప్తి చేసే దోమల నుండి రక్షించగలదని కూడా నమ్మకం.

రోజ్మేరీ: ఈ మొక్కలు నర్సరీలో లభిస్తాయి. ఇంట్లో పెంచుకోవడం చాలా సులభం. ఈ మొక్కలో వచ్చే పువ్వుల వాసన ఘాటుగా ఉంటుంది. ఈ వాసనకు దోమలు పారిపోతాయి. ఈ పువ్వులు ఇంట్లో పురుగుమందుగా కూడా ఉపయోగించవచ్చు. ఇలా చేయడానికి ముందుగా పువ్వులను కొన్ని గంటలపాటు నీటిలో నానబెట్టాలి. అప్పుడు ఆ నీటిని పురుగులు రాకుండా చల్లాల్సి ఉంటుంది.

తులసి: ఈ మొక్కకు సనాతన హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత ఉంది. ఎక్కువమంది ఇంట్లో కనిపించే మొక్క. ఇంటి బాల్కనీ లేదా మెయిన్ డోర్ వంటి ప్రదేశాల్లో పెట్టుకోవచ్చు. ఆ స్థలాన్ని శుభ్రం చేయడంతోపాటు దోమలు ఇంట్లో రావడాన్ని నియంత్రిస్తుంది. తులసి మొక్క నుంచి వచ్చే స్మెల్ కారణంగా దోమలు ఇంటికి దూరంగా ఉంటాయి.

క్యాట్నిప్: పుదీనా ఆకులను పోలి ఉండే ఈ మొక్క ఎండలోనూ, నీడలోనూ బాగా పెరుగుతుంది. ఇది పురుగు మందు కంటే ఎక్కువ ప్రభావంతమైనదిగా పరిగణించబడుతుంది. మీరు ఈ మొక్కను ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో అలాగే ఇంటి లోపల కూడా పెంచుకోవచ్చు. ఈ మొక్క దోమల నుండి మాత్రమే కాదు ఇతర కీటకాలు, సాలెపురుగుల నుండి కూడా రక్షించడంలో సహాయ పడుతుంది.

అజెరాటం: ఈ మొక్క క్రిమిసంహారక లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ మొక్కలు లేత నీలం, తెలుపు పువ్వులను కలిగి ఉంటుంది. ఈ పువ్వుల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. ఈ వాసన ప్రభావం వల్ల చుట్టుపక్కల దోమలు రావు. ఈ పువ్వులను నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఇంట్లో కూడా చల్లుకోవచ్చు.

అందరి బట్టలూ కలిపి ఉతికేస్తున్నారా?

వాషింగ్ మెషీన్లు ఉన్నాయి. అయితే అందరి బట్టలను ఒకేసారి కాకుండా విడి విడిగా ఉతకండి. దీని వల్ల ఒకరి బట్టల నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం తగ్గుతుంది. ఇలా బట్టలు ఉతకడం వల్ల క్రిములు వ్యాపించే ప్రమాదం కూడా తగ్గుతుంది.

ఎక్కువ డిటర్జెంట్ వాడకం : మీరు ఎక్కువ డిటర్జెంట్ ఉపయోగిస్తే అది శరీరంపై అలెర్జీ, చికాకు గురి చేసే అవకాశం ఉంది. అదే సమయంలో బట్టల రంగు కూడా త్వరగా పోయే అవకాశం ఉంది.

ఇంటిలోపల బట్టలు ఆరబెట్టవద్దు : కొంతమంది ఇంటిలోపల బట్టలు ఆరబెడతారు. బట్టలలో తేమ ఉంటుంది. ఇలా ఇంట్లోకి తేమ వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఇది కంటిలో ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్‌కు దారి తీస్తుంది.

బట్టలలో తేమ వల్ల ఇన్ఫెక్షన్ : బట్టలు సరిగా ఉతకకపోవడం, ఆరబెట్టకపోవడం వల్ల బట్టలో తేమ అలాగే ఉంటుంది. ఇది బ్యాక్టీరియాను మోసుకొస్తుంది. ఇది చర్మంపై స్కిన్ డెర్మటైటిస్ అనే అలెర్జీని కలిగిస్తుంది.

వర్షంలో బట్టల నుంచి ఫంగల్ ఇన్ఫెక్షన్ : మీకు ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా చర్మంపై మొటిమలు ఉంటే దీనికి కారణం మీ బట్టల్లో ఉండే తేమ కూడా కావచ్చు. బట్టలు సరిగ్గా ఆరబెట్టక పోవడం వల్ల కూడా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వస్తుంది.

అందరివి ఒకేసారి కాకుండా : ఈ మధ్య ప్రతి ఇంట్లో

కీళ్ల సంరక్షణకు ఆలివ్

వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక సమస్యలు వేధిస్తుంటాయి. మధుమేహం, అలసట, బలహీనత వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇందులో ప్రధానంగా ప్రతి ఒక్కరిని వేధిస్తున్నవి మోకాళ్లు, కీళ్ల సమస్యలు. ఈ సమస్యలను తగ్గించుకోవడానికి అనేక విధాల చికిత్సలు తీసుకుంటారు. కానీ ఈ సమస్యలు మాత్రం తగ్గవు.

ఆలివ్ చెట్టు ఆకుల రసం మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. ఆలివ్ లేదా ఆలివ్ ట్రీ లీఫ్ ఎక్స్‌ట్రాక్ట్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది.

వీటిని పాలీఫెనాల్స్ అని కూడా అంటారు. ఇవి శోథ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయి. అలాగే దీర్ఘకాలిక కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

రోనర్ ధమనుల లోపల కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో ద్వారా ఆలివ్ ఆయిల్ గుండెను కాపాడుతుందని అధ్యాయనాలు చెబుతున్నాయి. రొమ్ము క్యాన్సర్, అల్సరేటివ్ కొలిటిస్, డిప్రెషన్‌ను కూడా తగ్గించడంలో నూ సహాయపడుతుంది.

ఇటీవల ఓ వెబ్‌సైట్స్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో 55 అంతకంటే ఎక్కువ వయస్సు గల 124 మంది పాల్గొన్నారు. ఈ పరిశోధనకు స్విస్ ఎముకల శాస్త్రవేత్త మేరీ నోల్లే హెూర్కాజాతా నాయకత్వం వహించారు. 124 మందిలో పురుషులు, మహిళలు ఇద్దరూ సమాన సంఖ్యలో ఉన్నారు. వారిలో సగానికి పైగా అధిక బరువు ఉన్నవారు కూడా ఉన్నారు. వారిలో 62 మందికి రోజుకు రెండుసార్లు 125 మి.గ్రా ఆలివ్ ఆకుల రసం మాత్ర రూపంలో ఇచ్చారు. మరికొందరికి ప్లేసిబో ఇచ్చారు.

6 నెలల తర్వాత వారి మోకాలి నొప్పులు, ఆస్టియో ఆర్థరైటిస్ ఫలితాల స్కోర్ ఆధారంగా డెస్క్ చేశారు. ఇందులో వారి మోకాళ్ల నొప్పులు తగ్గినట్లుగా తేలింది. అలాగ ప్లేసిబో తీసుకున్న వారిలో మార్పులు తక్కువగా కనిపించాయి.

పరిశోధకుల అభిప్రాయం ప్రకారం డైటరీ సప్లిమెంట్స్ మోకాలి నొప్పిని తగ్గించగలవు. పురాతన గ్రీస్ నుండి సహజ నివారణలలో ఆలివ్ ఆకులను ఉపయోగిస్తున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఆలివ్ ఆకులను ఉపయోగించారు. అయితే ఈ ఆకుల రసాన్ని తీసుకోవడానికి ముందు వైద్యులను సంప్రదించాలని సూచించారు.

జగన్మోహన్ రెడ్డి విశాఖ రావడానికి ఎటువంటి బిల్లు అక్కర్లేదు! గుడివాడ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నుంచి పాలన చేస్తామన్న ప్రకటనపై జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని, ఆయన విశాఖ రావడానికి ఎటువంటి బిల్లు అవసరం లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. అదివారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా పాలన సాగించవచ్చని, త్వరలోనే ఆయన విశాఖకు రానున్నారని చెప్పారు. ఋషికొండ మీద నిర్మిస్తున్నది ప్రభుత్వ భవనాలు అని కూడా మంత్రి స్పష్టత ఇచ్చారు. ఆ భవనాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి కానీ, ప్రభుత్వ కార్యాలయాలకు కానీ వినియోగించే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తుంటే పవన్ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కట్టా చేస్తుందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి మీద విద్వేషం, మాటల్లో విషం నింపుకొని పొంతన లేని ప్రసంగాలు చేస్తున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. ఋషికొండ చూడ్డానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ అక్కడ జరుగుతున్నవి అక్రమ నిర్మాణాలని, అక్కడ స్థలాలను కట్టా చేశారని, ఈ నిర్మాణాలకు ఎవరు అనుమతి ఇచ్చారని అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. ఋషికొండ మీద జరుగుతున్న నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయని, షరతులను ఏమాత్రం ఉల్లంఘించలేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. అక్కడికి సమీపంలోనే రామానాయుడు స్టూడియో, వెంకటేశ్వర స్వామి ఆలయం, ఐటి కంపెనీలు కొండ మీదే నిర్మించారు. ఇవన్నీ అభివృద్ధిలో భాగమే అని ఆయన అన్నారు. భూమి లభ్యత తక్కువగా ఉన్న చోట కొండల మీద ఇటువంటి భవనాలు నిర్మించడం సర్వసాధారణమని, మిగిలిన రాష్ట్రాల్లో ఇతర దేశాల్లో కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తారన్న విషయం పవన్ కళ్యాణ్ కు తెలియక పోవడం దురదృష్టకరమని అన్నారు. రామోజీ ఫిలిం సిటీ కొండ మీద నిర్మించిన విషయం పవన్ కు తెలియదా? ఈయన గారి అన్న చిరంజీవి ఇంటి నిర్మాణం కొండమీద జరిగింది కదా? పీటస్సింటికి లేని అభ్యంతరం ఋషికొండ నిర్మాణాలకే వచ్చిందా? అని అయన ప్రశ్నించారు. "ఋషికొండ వద్ద ఉన్నప్పుడే ఫేస్ ట్రస్టింగ్ ఇచ్చుకుని గీతం కాలేజిని చూస్తే మీ డాడీ (చంద్రబాబు) హయాంలో అతని సన్నిహితుడికి 43 ఎకరాల ప్రభుత్వ భూమి ఏవిధంగా అన్యాక్రాంతం చేశారో తెలిసేదని, ఆ భూకబ్జాలు తెలిసి కూడా తెలియనట్టు పవన్ కళ్యాణ్ నటించడం శోచనీయమని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు నాయుడు కోసం కొలిలా ఎగురుతున్న పవన్ కళ్యాణ్ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమాలను ఆ పార్టీ మంత్రులే బయట పెట్టినప్పుడు ఎందుకు మాట్లాడలేక పోయారని ఆయన ప్రశ్నించారు. నది ఒడ్డున చంద్రబాబు అక్రమంగా ఇల్లు కట్టుకుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు పెద్దవి ఇవ్వలేదని అమర్నాథ్ ప్రశ్నించారు.

చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలోకి చంద్రబాబు నాయుడు కోవర్టులను పంపించింది వాస్తవం కాదా? అన్నకు జరిగిన అన్యాయాన్ని కూడా మర్చిపోయి చంద్రబాబుకు ఊడిగం చేస్తూ, ఎందుకు భయపడుతున్నావని పవన్ కళ్యాణ్ నుమంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రజారాజ్యం పార్టీకి 18 సీట్లు వస్తే.. జెండాపీకేద్దామా! అని రానిన రామోజీరావుకు ఎందుకు అడుగులకు మడుగులోత్తుతున్నావని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తన జెండాను పక్కనపెట్టి బాబు అజెండానుమోస్తున్నాడని అమర్నాథ్ విమర్శించారు.

విశాఖలో 1,50,000 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే, అది ముందుకు సాగకుండా చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి అడ్డం కులు సృష్టించాడు. దాని గురించి ఎప్పుడైనా ప్రశ్నించావా? అమరావతి ఒక కులానికి చెందిన రాజధాని అని అన్న నీకు ఇప్పుడు ఎం దుకు అమరావతి నచ్చుతోంది? గాజువాకలో ఓడిపోయిన తర్వాత ఏ రోజైనా ఆ నియోజక వర్గ ప్రజలను తిరిగి కన్నెత్తైనా చూసావా? గాజువాక ప్రజలకు నువ్వు సమాధానం చెప్పాలి అని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

పీటస్సిటి బట్టి చూస్తే పవన్ కళ్యాణ్ కుపొలిటికల్ స్టాండ్ లేదని అర్థమవుతుందని అమర్నాథ్ అన్నారు. సుమారు పది రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన పవన్ కళ్యాణ్ ఇప్పటికీ అర్థం పర్థం లేని ప్రసంగాలు చేశారు. మిగిలిన రోజుల్లోనైనా అర్థవంతమైన ప్రసంగాలు చేయాలని, జగన్ మోహన్ రెడ్డిని గద్దె దించి, దత్త తండ్రి అయిన చంద్రబాబును సీఎం పదవిలో కూర్చో పెట్టాలన్న సాధ్యం కానీ ఆలోచనలను ఇప్పటికైనా మానుకోవాలని పవన్ కళ్యాణ్ కు మంత్రి అమర్నాథ్ హితవు చెప్పారు.

కన్నుల పండువగా సీతారామకళ్యాణం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాములకు కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎస్సెనెస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, కంచర్ల రాజేశ్వరరావు, రాధ దంపతులు భక్తులు పాల్గొన్నారు.

పగటిపూట రెక్కీ వేస్తూ రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర ముఠా అరెస్ట్

నలుగురు నిందితుల పై 11కేసులు నమోదయ్యాయి. నిందితులు విశాఖ పట్నం,వేస్ట్ గోదావరి ,గుంటూరు జిల్లా చెందిన వారు గా విచారణ లో వెల్లడి. నిందితుల వద్ద నుంచి 294గ్రాముల బంగారం 800గ్రాముల వెండి 75వేల నగదు వదేకి కొన్ని స్వాధీనం చేసుకున్నాము

గుంటూరు జిల్లా లో రేషన్ మాఫియా పై దృష్టి సారిస్తాము. రేషన్ మాఫియా ని కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాగం పటిష్ట చర్యలు చేపడుతుంది. ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు తమ సొకర్యం కోసం ఇంట్లో హౌస్ మానిటరింగ్ సిస్టం ని ఏర్పాటు చేసుకోవాలి.

ఈరోజు రైల్వే ఏరియా సమితి లో వున్న టౌన్ ఏరియా భజన మందిలి వారిచే స్వామి వారి పల్లకి ఊరేగింపు అత్యంత వైభవముగా జరిగినది. ప్రతీ ఇంటిలో వున్నవారు స్వామివారికి హారతి ఇచ్చారు.180 మందిగురు సేవాదళ్ మరియు భక్తులు పాల్గొన్నారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

కేసులో సుప్రీంకోర్టును పాడిగింపు కోరిన సెబీ..

అదానీ-హిండెన్‌బర్గ్ కేసులో సెబీ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే తన దర్యాప్తు నివేదికను అందించటానికి కాదు.

ఈ అంశంపై తగిన చర్యలు తీసుకున్నామని, 15 రోజుల తర్వాత నివేదికను అందజేస్తామని మార్కెట్ రెగ్యులేటర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన దరఖాస్తులో పేర్కొంది. దీనికి ముందు సుప్రీంకోర్టు సెబీకి ఆగస్టు 14 వరకు గడువు ఇచ్చింది. అలాగే ఆగస్టు 29న విచారణ తేదీగా నిర్ణయించింది. అంటే ఆగస్టు 29న సెబీ ఈ అంశంపై తుది నివేదికను సమర్పించనుంది.

ఇదిలా ఉండగా ప్రభ్యాత అకౌంటింగ్ సంస్థ అదానీ పోర్ట్స్ కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో సోమవారం మార్కెట్ల ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్ విలువ క్షీణతను నమోదు చేశాయి. రాజీనామా చేయడానికి ముందు డెలాయిట్ అమెరికన్ పార్ట్నర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై స్వతంత్ర బాహ్య విచారణకు పిలుపునిచ్చింది. అయితే ఆరోపణలు తమ ఆర్థిక స్థితిపై ఎలాంటి ప్రభావం చూపలేదని, డెలాయిట్ రాజీనామాకు గల కారణాలు సంతృప్తికరంగా లేవని అదానీ పోర్ట్స్ పేర్కొంది.

ఈ రోజు మార్కెట్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 4.50 శాతానికి పైగా నష్టపోతున్నాయి. ఇదే క్రమంలో అదానీ పోర్ట్ అండ్ సెజ్ స్టాక్ 2.75 శాతం పడిపోయింది. అదానీ పవర్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ షేర్లు 2 శాతానికి పైగా పడిపోయాయి. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లు 3.50 శాతం పతనమయ్యాయి. ఇక సిమెంట్ కంపెనీల విషయానికొస్తే.. ఏసీసీ షేర్లు 2 శాతం, అంబుజా సిమెంట్ షేర్లు 3.50 శాతం పడిపోగా.. NDTV షేర్లలో 1.5 శాతం పడిపోయింది.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి 10వేల రూపాయలు విరాళం అందజేసిన జడ్పీటిసి రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గొల్లపేట గ్రామంలో శ్రీ కృష్ణ ఆలయ నిర్మాణానికి జిల్లా పరిషత్తు స్థాండింగ్ కమిటీ సభ్యులు పరవాడ జెడ్పటిసి పయిల సన్యాసి రాజు 10 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ పెద్దలకు అందజేసి వారి యొక్క భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం పంచాయతీ సర్పంచ్ కూంబత్తు వరలక్ష్మి సీతారామయ్య, గొల్లానిపాలెం ఇన్చార్జ్ సర్పంచ్ గొర్లి గోపి, వైయస్సార్సిపి యువ నాయుకుడు బండారు శ్రావణ్ కుమార్, సారిపల్లి సోము నాయుడు,సారిపల్లి అశోక్,ఉప్పుల నర్సింగరావు, గొలగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు పాదయాత్ర ను జయప్రదం చేయండి!

పరవాడ, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం 4 గంటలకు విశాఖపట్నం సముద్ర తీరాన ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టబోతున్నారు. కావున ఈ కార్యక్రమానికి పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న కోరారు.

నగరంలో ఆర్ఆర్ అక్వా స్పోర్ట్స్ నిర్వహించిన స్విమ్మింగ్ పోటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని రైల్వే న్యూకాలనీ రైల్వే క్రికెట్ స్టేడియం వెనుక ఉన్న ఆర్ఆర్ అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈరోజు ఉదయం 8:30 గంటల నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికల కోసం ఈత పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి.కృష్ణమోహన్ హాజరై పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా అయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఆర్ఆర్ అక్వా స్పోర్ట్స్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా పెద్ద విషయమన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు తమ జీవితంలో పురోభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఆచార్య కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో కూడా ఎప్పటికప్పుడు అన్ని క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు! విద్యార్థి మానసికంగా దృఢంగా ఉంటాడు! ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా కూడా స్విమ్మింగ్ పోటీలు నిర్వహించవచ్చని, అవసరమైతే కమిటీ సభ్యులు సంప్రదించాలని కోరారు.

సాయంత్రం 4:30 గంటలకు కార్యక్రమం ముగించి, పాల్గొన్న వారందరికీ మెడల్స్ మరియు సర్టిఫికెట్లతో సత్కరించారు. కార్యక్రమంలో జెడి న్యూస్ మేనేజింగ్ ఎడిటర్ రాఘవేంద్ర మిత్రా నగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అగర్వాల్ క్రాకర్స్, కపిల్ అగర్వాల్, జెడి న్యూస్ బ్యూరో చీఫ్ సూర్య ప్రకాష్ శర్మ, విశాఖ సందేశం తెలుగు మాస పత్రిక ఎడిటర్ కెవి శర్మ తదితరులు పాల్గొన్నారు! కార్యక్రమంలో నగరంలోని అన్ని పాఠశాలల నుంచి సుమారు 156 మంది బాలబాలికలు ఈత పోటీల్లో పాల్గొన్నారు.

సీబీఐ కోర్టుకు అవినాష్ రెడ్డి..

అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అరోపణలను ఎదుర్కొంటోన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కడప లోక్‌సభ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి.. ఇవ్వాళ సీబీఐ న్యాయస్థానానికి హాజరయ్యారు. గతంలో జారీ చేసిన సమన్ల నేపథ్యంలో ఆయన కోర్టుకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వైఎస్ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిపై సీబీఐ అధికారులు 145 పేజీల అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. దాన్ని న్యాయస్థానానికి సమర్పిం చారు. అప్రూవర్‌గా మారిన డ్రైవర్ దస్తగిరి పేరు కూడా ఇందులో చేర్చారు. అవినాష్ రెడ్డితో పాటు మిగిలిన ఇద్దరు కూడా ఇవాళ విచారణకు హాజరయ్యారు. దస్తగిరి విచారణకు రాలేదు.

భాస్కర్ రెడ్డి ఇప్పటికే అరెస్టయిన విషయం తెలిసిందే. సీబీఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్ గూడ కేంద్ర కారాగారంలో విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ ఉదయం భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవను పోలీసులు న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఇరు పక్షాల వాదోపవాదాలను ఆలకించిన అనంతరం న్యాయస్థానం.. ఈ విచారణను సెప్టెంబర్ 1వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ డైరెక్టరగా పనిచేసిన రామ్ సింగ్‌పై ఫిర్యాదు చేస్తూ అవినాష్ రెడ్డి.. ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. రామ్ సింగ్ హయాంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు మొత్తం పక్కదారి పట్టిందని పేర్కొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న హైప్రొఫైల్ మర్డర్ కేసు ఇది. 2019 మార్చి 15వ తేదీన పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానంద రెడ్డి దారుణహత్యకు గురయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు చోటు చేసుకున్న ఈ ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది.

డైట్ లో సాఫ్టేర్ ఉద్యోగాల ప్రాంగణ నియామకాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలో టెక్నిక్స్ ఇంటెగ్రేషన్ టెక్నాలజీస్ కంపెనీకి ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. టెక్నిక్స్ ఇంటెగ్రేషన్ టెక్నాలజీస్ కంపెనీకి చెందిన ట్రైనింగ్ హెడ్ పి. రవి కుమార్ శ్రీనివాస్ డైట్ కళాశాల విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు.ఇందులో డైట్ కళాశాలకు చెందిన 88 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 35 మంది వ్రాత పరీక్షలో ఉతీర్ణులు అయ్యారు . తదుపరి టెక్నికల్ ఇంటర్వ్యూ నిర్వహించ గా ఇందులో 22 మంది తదుపరి హెచ్ ఆర్ ఇంటర్వ్యూ కి అర్హత సాధించారు. హెచ్ ఆర్ ఇంటర్వ్యూ అవైన్ లో నిర్వహిస్తామని టెక్నిక్స్ ఇంటెగ్రేషన్ టెక్నాలజీస్ కంపెనీకి చెందిన ట్రైనింగ్ హెడ్ పి. రవి కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ తో చాలా సాఫ్టేర్ కంపెనీ లు ఎంపానెల్ చేసుకున్నారు అని తద్వారా విద్యార్థులకు మరిన్ని ఎక్కువ నియామకాలు జరుగుతాయి అని తెలియజేసారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ టెక్నిక్స్ ఇంటెగ్రేషన్ టెక్నాలజీస్ కంపెనీ మల్టీ నేషనల్ కంపెనీ లో ఒకటి అని దానికి విద్యార్థులు అందరూ తమ ప్రతిభ కనబరచాలి అని ప్రోత్సహించారు. డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే.పార్వతి మాట్లాడుతూ డైట్ లో ప్రాంగణ నియామకాలకు పెద్ద ఏట వేశారు అని దీనిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ వై హేమంత్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు బి టెక్ . మూడవ సంవత్సరములోనే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ అందించడము జరుగుతుందని దీనివలన మల్టీనేషనల్ కంపెనీలలో మా విద్యార్థులు ఉద్యోగములు సాధించి వున్నత స్థానములలో స్థిరపడి నారు. స్కిల్ ఉన్న ప్రతి విద్యార్థి కి ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయ్ అని తెలియజేసారు.

తెలంగాణకు అమిత్ షా ఖరారైన షెడ్యూల్



హైదరాబాద్: తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఆ పార్టీ అగ్రనేతలు పర్యటించేలా ప్లాన్ చేసింది. తాజాగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారైంది.

ఈ నెల 27న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. అదే రోజున ఖమ్మంలో భారీ సభ నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది.

ఇప్పటికే అమిత్ షా పర్యటన రాష్ట్రంలో రెండు సార్లు వాయిదా పడింది. బిపర్‌జాయ్ తుఫాన్ కారణంగా ఒకసారి, మణిపూర్ అల్లర్లు, వర్షాకాల పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో మరోసారి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది.

అసెంబ్లి ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో తెలంగాణలో పర్యటించాలని బీజేపీ రాష్ట్ర నేతలు అమిత్‌షాకు పదే పదే విన్నవించారు. అసెంబ్లి ఎన్నికలకు ఇక నాలుగు నెలల సమయమే ఉండడంతో అమిత్ షా రాష్ట్ర పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

చోడవరంలో ఘనంగా ప్రభుత్వ కార్యక్రమముల ముగింపు కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చోడవరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం, ప్రజా దీవెన ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు అవాకులు చవాకులతో ప్రజలను మభ్యపెడుతున్నారు. వాలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు ద్వేషం వ్యక్తపరచడం శోచనీయం. 150 కోట్ల రూపాయలతో చోడవరం నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి అవసరాల కోసం ఇంటింటికి మంచినీటిని అంది స్తాం. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడు తూ దేశంలో నెరుగా లబ్ధి దారులకు లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగనికే సొంతం. ప్రజల కోసం ఇంకా ఏమేమి చేయగలనని నిత్యం తృష్ణ కలిగిన నేత జగన్. గడపగడపకు అందించిన సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. చంద్రబాబు, పప్పు, దత్తపుత్రుడు మాయ మాటలు చెప్పి మోసపూరిత హామీలు ఇస్తున్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి. గడపగడపలో ప్రతి మహిళ మోమునపై చిరునవ్వు చిందిస్తున్నారు. చోడవరంలోని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు వైసీపీపై నిత్యం ఇలాగే ఉండాలి.

ఢిల్లీకి వెళ్లి మోదీకి చెప్తాను, మా డాడీ చంద్రబాబుకి చెప్తాను, మా అత్తగారి ఊరు రష్యాకి వెళ్లి పుతిన్‌కి చెప్తాను, అంటే భయపడే వాళ్ళు ఎవరు లేరు పవన్ అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయి.

చోడవరం శాసనసభ్యులు ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్ళి చోడవరం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు తీసుకున్నాము. ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ప్రజా సేవ చేశాం.

నియోజకవర్గంలో ఉన్న ప్రాధాన్యత సమస్యలను వైవి. సుబ్బారెడ్డి సమక్షంలో పరిష్కరిస్తాం అన్నారు, ఎమ్మెల్యే కన్నబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లి పల్లి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 255 వినతులు

విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి 255 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ మయూరీ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ఆర్.డి.ఓ సూర్య కళ, ఉప కలెక్టర్లు పద్మలత, సూర్య నారాయణ తదితరులు వినతులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలపై 181, గ్రామ వార్డు సచివాలయం శాఖకు సంబంధించి 35, గృహనిర్మాణానికి 10, డి.ఆర్.డి.ఏ. 9, జిల్లా పంచాయతీ రాజ్ శాఖకు 10, పురపాలక శాఖకు 07, మిగిలినవి ఇతర శాఖలకు వినతులు అందాయి.

స్పందన అనంతరం అనంతృప్తి వినతులపై కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూకు సంబంధించిన వినతులపై తహసీల్దార్ పోలీస్ శాఖల వారు సంయుక్తంగా హాజరై పరిష్కరించాలన్నారు.

విగ్రహాన్ని దండతో ముస్తాబు చేసిన విశ్రాంతోద్యోగులు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): 41 డివిజన్‌లో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ సారధ్యంలో గాంధీజి అడుగుపెట్టిన గాంధీనగర్ పార్కులో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం గాంధీగారి నిలువెత్తు విగ్రహాన్ని దండతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం కాకినాడ వారి సహకారంతో దండ ఏర్పాటు చేసిన వారికి గోడివెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.

కళ్యాణ లోవ రిజర్వాయర్ నుండి సాగు నీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): కళ్యాణిలోవ రిజర్వాయర్ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంత రైతాంగం వ్యవసాయ అవసరాల నిమిత్తం సాగునీరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా సోమవారం ఉదయం రైతుల హర్షధ్వానాల మధ్య అత్యంత కోలాహల వాతావరణంలో సాగునీరు విడుదల చేయబడింది.

మొదటగా సంప్రదాయ పద్ధతిలో గంగా దేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాగునీరు విడుదల చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీపీ పైల రాజు, మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అదిమూర్తి, చీమలపాడు సర్పంచ్ వంబరి గంగరాజు, మండల వైఎస్ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శి కిలం శంకర్రావు ,జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మడి దొరబాబు, ఎమ్మార్వో ఉమామహేశ్వరరావు తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు రైతులు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మశ్రీ మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవాలని త్వరా పాడిపంటలతో మన ప్రాంత రైతాంగం ఇంట సిరులు నిండాలని వారి ఆకాంక్షను తెలియజేశారు. కళ్యాణ లోవ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి త్వరలోనే అందుకు అవసరమైన కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని తెలియజేశారు.

ఆగస్టు 15న 4 దేశాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!

ఆగస్టు 15 అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినరోజు అని కుక్కున చిన్నపిల్లలు కూడా చెప్పేస్తారు. 1947, ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి లభించిందనేమాట అందరికీ తెలిసిందే. ఇందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన దేశమంతా పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటారు. అయితే ఆగస్టు 15కేవలం మన భారతదేశానికి మాత్రమే గొప్పరోజు కాదు, మనతోపాటు ఇంకొక 4దేశాలకు ఇది స్వేచ్ఛను పొందిన రోజు. బానిస సంకెళ్ళను తెంచుకుని విముక్తి పొందినరోజు. భారతదేశంతో పాటు ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న మరొక 4దేశాలేవో తెలుసుకుంటే..

ఉత్తర, దక్షిణ కొరియా..

ఉత్తర, దక్షిణ కొరియా దేశాలు జపాన్ బానిసత్వంలో ఎళ్ళకేళ్ళుగా మగ్గిపోయాయి. స్వాతంత్ర్యం కోసం పోరాడాయి. వీరి అలుపులేని పోరాటాల ఫలితంగా 1945, ఆగస్టు 15వ తేదీన జపాన్ పాలన నుండి విముక్తి లభించింది. నిజానికి అమెరికన్, సోవియన్ సైన్యం కలిసి కొరియాపై జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా యుద్ధంచేసి జపాన్ ను అణిచివేశాయి. 1945లో స్వాతంత్ర్యం లభించినా 1948లో ఈ కొరియా దేశం ఉత్తర, దక్షిణ కొరియాగా విభజించబడింది. ఇలా కొరియా భారతదేశానికంటే ముందే బానిసత్వపు సంకెళ్లు తెంచుకుంది.

బ్రూయిన్.. భారతదేశం లాగా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం పొందిన మరొక దేశం బ్రూయిన్. ఇది 1971లో బ్రిటిష్ పాలకుల బానిసత్వం నుండి విముక్తి చెంది స్వాతంత్ర్యాన్ని సాధించుకుంది. అయితే పేరుకు స్వాతంత్ర్యం వచ్చిందన్నమాటే కానీ బ్రూయిన్, అరేబియా, పోర్చుగల్ తో సహా అనేక ద్వీపాలను బ్రిటిష్ పాలకులు పాలించారు. చాలా ఆలస్యంగా ఈ ప్రాంతాలలో మార్పు వచ్చి, బ్రిటిష్ ఆధిపత్యం తగ్గింది.

డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగో..

రిపబ్లిక్ ఆఫ్ కాంగో దేశం కూడా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ దేశం 1960లో ఆగస్టు 15న ఫ్రాన్స్ నుండి పూర్తిగా స్వాతంత్ర్యంగా ప్రకటించబడింది. ఇది ఆఫ్రికా ఖండం మధ్యలో ఉన్న దేశం.

చెన్ స్టైయిన్ ప్రపంచంలో అరవ అతిచిన్న దేశం. ఈ దేశానికి కూడా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చింది. స్వతంత్ర్యానికి ముందు ఈ దేశం జర్మనీ ఆధీనంలో ఉండేది. భారతదేశం కంటే ఎన్నో రెట్లు చిన్నదైన ఈ దేశం భారతదేశానికంటే ముందే 1940, ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సంపాదించింది. అప్పటి నుండి ఈ దేశ ప్రజలు ఆగస్టు 15ను ప్రత్యేకదినంగా జరుపుకుంటున్నారు.

అర్జీదారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందనలో దరఖాస్తు లేదా ఫిర్యాదు ఇచ్చిన అర్జీ దారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. గడువులోగా తప్పక సమాధానం ఇవ్వాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలన్నారు. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సూరజ్ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి అనిత, డి ఆర్ డి ఎ పిడి లక్ష్మీపతి దరఖాస్తులు స్వీకరించారు. స్పందనకు 282 ఫిర్యాదులు దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ కాలువ పనులు త్వరగా చేయాలని ధర్నా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కుల వివక్ష పాటిస్తున్న కుల దురహంకారులకు సహకరిస్తున్న జీవీఎంసీ 8వ జోనల్ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద చర్య తీసుకోవలనీ, 91వ వార్డు నేతాజి నగర్ గోపాల పట్నంలో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ సోమవారం ఉదయం 11గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

జీవీఎంసీ 8వ జోనల్ అధికారులు కుల వివక్షతను విడనాడి 91వ వార్డు నేతాజి నగర్‌లో ఆపేసిన కాలవ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై రాజు డిమాండ్ చేశారు. దళిత కుటుంబం ఇంటి పక్క నుండి కాలువ కట్టకూడదని వివక్షతతో కాలువ నిర్మాణ పనులు కొంతమంది వ్యక్తులు అడ్డుకుంటే జీవీఎంసీ అధికారులు వారిపై చర్య తీసుకోకపోగా వారిని బలపరిచే విధంగా వ్యవహరించడం కుల వివక్షతకు పాల్పడడమే అవుతుంది. ప్రభుత్వ అధికారులు, వైసిపి నాయకులు బెహరా భాస్కర రావు ఒత్తిడిపై ఈ విధంగా వ్యవహరించడం సరి కాదంటూ నినదించారు.

సచివాలయం సిబ్బంది కాలవ నిర్మాణ విషయంలో కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదు ఉపసంహరించాలనీ బాధిత కుటుంబాన్ని బెదిరించడాన్ని కెవిపిఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

పరిసరాల శుభ్రత ఆరోగ్యానికి భద్రత జీవీఎంసీ వారి నినాదాన్ని గాలికి వదిలేసి 91 వ వార్డులో కాలువ నిర్మాణం కోసం తవ్విన గోతుల్లో దోమలు ఈగలు పెరిగిపోయి వాతావరణం కలుషితం అవతున్నా పట్టించుకున్న పాపానికి అధికారులు పోలేదు. వైఎస్సార్ ప్రభుత్వం దళితుల కోసమే పాటుపడుతున్నట్లు డబ్బా కొట్టుకోవడం తప్ప స్థానిక నాయకులు దళిత వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పట్టించుకునే పాపానికి పోలేదు, ఇప్పటికైనా ఆగిపోయిన కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని కెవిపిఎస్ నాయకులు వై రాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎం.సుబ్బారావు, సిఐటియు నాయకులు చంద్రమౌళి, మత్స్యకారుల నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నా భూమి నా దేశం-
నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయాకరావుపేట నియోజవర్గం నక్కపల్లి మండలం నిపెచ్చి అగ్రహారం గ్రామంలో నా భూమి-నా దేశం కార్యక్రమం వైసిపి కోఆర్డినేటర్, రాష్ట్ర మౌలిక సదుపాయాల డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ అన్నట్లు "జవితంలో ప్రతిరోజు ప్రతిక్షణం శరీరంలోని ప్రతి అణువు మాతృ భూమి కోసం జివించడమే స్వాతంత్ర యోధులకు మనం సమర్పించిన నివాళులు" అని శిలాఫలకం పై ప్రాసి ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమంలో వెదుళ్ల వెంకటరమణ, మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి, పాపారావు, సచివాలయ ఉద్యోగులు, రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాస్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో 90 శాతం పరిష్కారం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సోమవారం జగనన్నకు చెబుదాం జిల్లాస్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార కార్యక్రమాన్ని సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, కాకినాడ ఆర్డీవో ఎన్.వి.వి.సత్యనారాయణలతో కలిసి ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గృహ మంజూరు, ఉపాధి అవకాశాలు, రెవెన్యూ సేవలు, సర్వే, ఫించన్, బీమా మంజూరు తదితర అంశాలపై లిమిత్తం 245 అర్జీలులి అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. గత సంవత్సరం నియోజకవర్గ/ డివిజన్/ మండల కేంద్రాల స్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మండల స్థాయిలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సోమవారం సామర్లకోటలో జిల్లా స్థాయిలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారుగా 90 శాతం అర్జీలను పరిష్కరించడం జరిగిందని, ప్రధానంగా వివిధ శాఖల నుంచి రీఓపెన్ అయ్యే దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టనట్లు తెలిపారు. అదేవిధంగా ఒకే అంశంపై మళ్లీ మళ్లీ అర్జీలు నమోదు కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఈ కార్యక్రమం కింద క్షేత్రస్థాయిలో, 1902 ద్వారా, డయల్ యువర్ కలెక్టర్, డయల్ యువర్ కమిషనర్, డయల్ యువర్ ఎస్పీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం అనంతరం సంబంధిత శాఖల అధికారులు సామర్లకోటలోని తమ శాఖలకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సామర్లకోట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ జే.రామారావు, సామర్లకోట తహసీల్దార్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగిన నేపథ్యంలో కాకినాడ కలెక్టరేట్ స్పందన హాల్‌లోనూ కలెక్టరేట్ ఏవో జివిసిఎస్ శ్రీనివాస వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ అంశాలపై మొత్తం-206 వినతులు అందాయి.

నా భూమి నా దేశం కార్యక్రమంలో ఎంపీపీ సూరిబాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలో గల గోపాలపురం గ్రామ సచివాలయం వద్ద సోమవారం నాభూమి- నాదేశం నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు., ఎంపీపీ సూరిబాబు సచివాలయం దగ్గర నేలతల్లికి వందనం సమర్పించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్షీరిపాతుల లక్ష్మి, ఎంఐఎస్ఆర్టిఎస్ ఏపీవో సుప్రియ, టెక్నికల్ అసిస్టెంట్ ,వార్డు మెంబర్లు ,కార్యకర్తలు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మొక్కల నాటిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 76వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజలో రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా ఆధ్వర్యంలో గో గ్రీన్ పేరుతో మెగా ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు సహకరించాలని, పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కాలుష్య నియంత్రణ కొరకు ప్రజలలో అవగాహనతో పాటు ప్రతి చోటా మొక్కల పెంచే విధంగా చూడాలన్నారు. గో గ్రీన్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కలు నాటడం ఎంత సంతోషంగా ఇచ్చిందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కాలేజ్ యాజమాన్యం తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాడి పద్మా రెడ్డి, కళాశాల కార్యదర్శి డాక్టర్ జి మధు కుమార్, కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన ఏయూ విద్యార్థి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాలకు చెందిన మజ్జి వంశీ కృష్ణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో వంశీ కృష్ణను అభినందించారు. అభిమన్న వయస్సులో, తొలి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత నేపథ్యం నుంచి వచ్చి, ఉన్నత ఆశయంతో ఎదగడం సంతోషమన్నారు. విశ్వవిద్యాలయానికి పేరు తెచ్చే విధంగా నడచుకోవాలని వీసీ సూచించారు. ఏయూ విద్యార్థులు అత్యున్నత స్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థిగా ఉన్న సమయంలో న్యాయాధికారుల ప్రసంగాలు, వర్క్‌షాప్ అందించిన ప్రత్యేక శిక్షణ తరగతులు తనకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏయూ న్యాయ కళాశాల ఆచార్యులు కె.సీతామాణిక్యం, ప్లేస్‌మెంట్ అధికారి, వి.ఆర్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్క్రీన్ షేరింగ్ యాప్‌తో రూ.4 లక్షలు కొట్టేశారు

బెంగళూరు: టెక్నాలజీ రోజురోజుకీ కొత్త పుంతలు తొక్కుతోంది. దాంతో రకరకాల యాప్‌లు ఫోన్ ప్లేస్టోర్‌లోకి వచ్చిపడుతున్నాయి. తాజాగా 'రస్ట్ డెస్క్' అనే యాప్‌ను ఆసరా చేసుకొని సైబర్ నేరగాళ్లు రూ.4 లక్షలు కొట్టేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రం మంగళూరులోని మేరీ హిల్‌కు చెందిన డెబ్బై ఏళ్ల వృద్ధుడు కొంత కాలంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నాడు. షేర్ల గురించి మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని భావించి ఇంటర్నెట్‌లో శోధించాడు. ఆ క్రమంలో ఆగస్టు 10వ తేదీన ఓ నంబర్‌కు ఫోన్ చేశాడు. అవతలి వ్యక్తి మరో నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించాడు. అతను చెప్పిన నంబర్‌కు ఫోన్ చేయగా.. ఓ మహిళ వృద్ధుడితో మాట్లాడింది. తాను మ్యూచువల్ ఫండ్స్ గురించి తెలుసుకోవాలనుకుంటున్నానని ఆమెకు వివరించగా.. మరో నంబర్ నుంచి ఫోన్ చేసి 'రస్ట్ డెస్క్' యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని చెప్పింది. ఆ యాప్‌లో కావాల్సిన సమాచారం దొరుకుతుందని వృద్ధుడిని నమ్మించింది.

వెంటనే బాధితుడు ఆ యాప్‌ను తన ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకున్నాడు. ఆ తరువాత స్క్రీన్ మొత్తం ఎర్రగా చూపించింది. ఏం జరిగిందో తెలియక ఫోన్ పక్కన పెట్టేశాడు. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో బ్యాంక్ ఆఫ్ బరోడా అకౌంట్ నుంచి రూ.2లక్షలు, రెండు ఎస్బీఐ అకౌంట్ల నుంచి రూ.1.43 లక్షలు, రూ.35 వేలు, ఇండియన్ బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.26 వేలు డ్రా చేసినట్లు సందేశం రావడంతో కంగు తిన్నాడు. తాను మోసపోయానట్లు గ్రహించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు బాధితుడు తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గత నెలలో ఓ వ్యాపారవేత్త సైతం ఇలాగే రూ.57 వేలు పోగొట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

చైనా చేతికి సరికొత్త లేజర్ ఆయుధం

పొరుగు దేశమైన చైనా చేతికి సరికొత్త లేజర్ ఆయుధం వచ్చింది. ఈ విషయాన్ని అక్కడి శాస్త్రవేత్తలు వెల్లడించారని 'సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్' పేర్కొంది. తమ వద్ద ఉన్న లేజర్ నిర్వీర్యమంగా ఎంత దూరమైనా ప్రయాణిస్తుందని.. ఇది యుద్ధాల తీరుతెన్నులను పూర్తిగా మార్చేస్తుందని వారు చెబుతున్నారు. చైనాలోని చెంగ్డూలోని 'నేషనల్ డిఫెన్స్ టెక్నాలజీ' శాస్త్రవేత్తలు దేశీయంగా ఓ ప్రత్యేక కూలింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించారు.

93కు చేరిన హవాయి మృతుల సంఖ్య

ఈ కూలింగ్ సిస్టమ్ హైఎనర్జీ లేజర్‌కు వేడెక్కకుండానే శక్తిని అందిస్తుందని పేర్కొంది. అంటే ఆయుధాలు తమ లేజర్ కిరణాలను వాటికి అవసరమైనంత దూరం ప్రసరింపజేయవచ్చని తెలిపింది. యుద్ధ రంగంలో హైఎనర్జీ లేజర్లను వాడుతున్న సమయంలో అనవసరమైన వేడిని సృష్టించకుండా తమ వ్యవస్థ అడ్డుకొంటుందని వెల్లడించింది. **"ఇది హైఎనర్జీ లేజర్ వ్యవస్థల్లో ఓ విప్లవాత్మక పరిణామం"** అని నేషనల్ డిఫెన్స్ టెక్నాలజీ శాస్త్రవేత్త యువాన్ సెంగ్పూ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆగస్టు 4వ తేదీన 'ఆక్టా ఆప్టికే సినికా' అనే చైనా జర్నల్‌లో ఓ పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు.

వాస్తవానికి లేజర్ ఆయుధాలు వినియోగించే సమయంలో పుట్టుకొచ్చే ఉష్ణం పెద్ద సమస్య. ఇది పలు సాంకేతిక సమస్యలకు కూడా కారణమవుతోంది. ఇప్పటికే అమెరికా హైగ్రేడ్ లేజర్ వ్యవస్థ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తోంది. వీటిల్లో నేవీ అడ్వాన్స్‌డ్ కెమికల్ లేజర్, మిడిల్ ఇన్ఫ్రారెడ్ అడ్వాన్స్‌డ్ కెమికల్ లేజర్, టాక్టికల్ హైఎనర్జీ లేజర్, స్పేస్ బేస్డ్ లేజర్ వంటివి ఉన్నాయి. వీటిల్లో కొన్నింటిని క్షేత్ర స్థాయిలో అమెరికా పరీక్షించింది. వీటిని హైపర్‌సానిక్ క్షిపణులను ధ్వంసం చేయాడానికి కూడా వినియోగించాలనే ఆలోచనలో ఉంది. కానీ, ఈ లెజెర్డ రేంజ్ కేవలం కొన్ని కిలోమీటర్లు మాత్రమే. కానీ, తాజాగా చైనా కనుగొన్న టెక్నాలజీ లేజర్ విధ్వంసక శక్తిని మరింత పెంచనుంది.

ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన ఏడుగురు..

శిమ్లా: ఉత్తరాదిలోని పలు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ ఈ వానల ధాటికి విలవిల్లాడుతోంది. పదుల సంఖ్యలో ప్రాణనష్టం వాటిల్లుతోంది. ఆస్తినష్టం కూడా భారీగా ఉందని గణాంకాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు షేర్ చేసిన వీడియో ఒకటి వణుకుపుట్టిస్తోంది. అది జలప్రళయాన్ని తలపిస్తోంది.

హిమాచల్‌లోని మండి జిల్లాలో నంబల్ గ్రామంలో పొంగిపొర్లుతున్న వరదనీటికి సంబంధించిన వీడియో అది. ఆ నీటి ప్రవాహానికి ఏడుగురు వ్యక్తులు కొట్టుకుపోయారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ భయానక పరిస్థితిని ఎదుర్కొనేందుకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జతోగ్, సమ్మర్ హిల్స్ రైల్వే స్టేషన్ మధ్య ఉన్న రైల్వే ట్రాక్ ఈ వర్షాల ధాటికి కొట్టుకుపోయింది. దృశ్యాల్లో ఆ రైల్వే ట్రాక్ గాల్లో వేలాడుతున్నట్లు కనిపిస్తోంది. దాంతో కాండఘాట్-శిమ్లా మధ్య తిరిగే రైళ్ల సర్వీసులను రద్దుచేసినట్లు ప్రభుత్వం తెలిపింది.

చార్‌ధామ్ యాత్ర రెండు రోజుల పాటు నిలిపివేత.. 6 జిల్లాలకు రెడ్ అలర్ట్

ఆదివారం నుంచి ఈ వర్షాల వల్ల విపాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సోలన్ జిల్లాలోని జాదోన్ గ్రామంలో నిన్న రాత్రి కురిసిన కుంభవృష్టితో ఏడుగురు చనిపోయినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ట్వీటర్‌లో పేర్కొంది. అలాగే కొద్ది గంటల క్రితం శిమ్లా లోని ఓ ఆలయంపై కొండచరియలు విరిగిపడి 9 మంది మృతిచెందారు. తాజాగా నీటి ప్రవాహంలో ఏడుగురు కొట్టుకుపోయారు. ఇప్పటివరకు దాదాపు 30 మంది చనిపోయినట్లు సమాచారం. వర్ష పరిస్థితుల దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, కొండల ప్రాంతాలకు వెళ్లొద్దని ప్రజలను సూచించారు. నేడు, రేపు కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు.

ఇటీవల హిమాచల్‌లో భీకర వర్షాలు రాష్ట్రాన్ని వణికించిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రూ.7,020.28 కోట్ల నష్టం వాటిల్లింది. వర్ష సంబంధిత ఘటనల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.

ఆలయంపై పడిన కొండచరియలు: 9 మంది మృతి.. శిథిలాల కింద మరో 20 మంది

శిమ్లా: భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం అతలాకుతలమవుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుంభవృష్టికి పలు చోట్ల విపత్కర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా శిమ్లాలోని ఓ ఆలయంపై కొండచరియలు విరిగిపడి 9 మంది మృతిచెందారు.

సోమవారం ఉదయం సమ్మర్ హిల్ ప్రాంతంలోని శివాలయంపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆలయం కుప్పకూలి పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీయగా.. శిథిలాల కింద మరో 20 మందికి పైనే ఉన్నట్లు తెలిపారు. వారి కోసం గాలిస్తున్నారు.

ఉత్తర భారతంలో నేడు క్రాపణ సోమవారం కావడంతో ఉదయం నుంచే శివాలయానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చారు. ప్రమాద సమయంలో ఆలయం వద్ద దాదాపు 50 మంది వరకు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. ఆలయం కూలిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శిథిలాలను తొలగించి ప్రజలను రక్షించేందుకు స్థానిక యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తోందని తెలిపారు. ఘటనాస్థలాన్ని సీఎం పరిశీలించారు. వర్ష పరిస్థితుల దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, కొండల ప్రాంతాలకు వెళ్లొద్దని ప్రజలను సూచించారు.

భారీ వర్షాలు.. పేకమేడలా కూలిన డిఫెన్స్ కాలేజి

పలు ప్రాంతాల్లోనూ వర్ష సంబంధిత ఘటనల్లో మరణాలు సంభవించాయి. హిమాచల్‌లో 24 గంటల వ్యవధిలోనే 21 మంది మృతి చెందారని ముఖ్యమంత్రి సుఖు తెలిపారు. ఆదివారం సోలన్ జిల్లాలోని జాదోన్ గ్రామంలో కురిసిన కుంభవృష్టికి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గడిచిన 24 గంటల్లో శిమ్లాలో 131.6 మి.మీల వర్షపాతం నమోదైంది. నేడు, రేపు కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం నేడు స్కూళ్లకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాలు, కొండచరియల కారణంగా దాదాపు 750 రోడ్లపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఇటీవల హిమాచల్‌లో భీకర వర్షాలు రాష్ట్రాన్ని వణికించిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రూ.7,020.28 కోట్ల నష్టం వాటిల్లింది. వర్ష సంబంధిత ఘటనల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల దుర్మరణం

చిలకలూరిపేట: ఆ అన్నదమ్ముల ఎడుగుదలను చూసి విధికి కన్నుకుట్టిందేమో! రోడ్డు ప్రమాదం ఇద్దరినీ బలిగొంది. కష్టపడి చదివి జీవితాల్లో స్థిరపడిన సోదరులను ఒక్కసారిగా ఉలోకం నుంచి దూరం చేసి కన్నవారికి పుత్రశోకాన్ని మిగిల్చింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన కుమారులిద్దరూ ఊహించని ప్రమాదంలో చనిపోవడంతో ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరమూ కావడం లేదు. ఈ విపాదకర ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది.

కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన మోపూరి చెన్నకృష్ణారావు, గోవిందమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. కుమారులు రమేశ్ (31), బాలకృష్ణ (29)లను తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. ఇద్దరూ కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారు. రమేశ్ సీఆర్పీఎఫ్‌లో.. బాలకృష్ణ రైల్వే గేటు కీపర్‌గా పనిచేస్తున్నారు. రమేశ్ వివాహాలో విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం తన సోదరుడు వివాహ వేళ ఎండటంతో రైలు ఎక్కించేందుకు ఆయన్ను తీసుకుని బాలకృష్ణ ద్విచక్ర వాహనంపై కట్టుబడివారిపాలెం నుంచి బయల్దేరారు.

మార్గంమధ్యలో యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద హైవేపై మరమ్మతుల దృష్ట్యా ప్రమాదాల నివారణకు రోడ్డుపై పెట్టిన వేగనిరోధకాల వద్ద బాలకృష్ణ బైక్‌ను నెమ్మదిగా నడిపారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన లారీ.. బైక్‌ను ఢీకొట్టి అన్నదమ్ములు ఇద్దరి పైనుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో రమేశ్, బాలకృష్ణ అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలను యడ్లపాడు పోలీసులు చిలకలూరిపేట మార్చురీకి తరలించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన ఇద్దరు కుమారుల మృతితో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. రమేశ్‌కు భార్య, 6 నెలల పాప ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్రస్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నాగజ్యోతి కి రెండు బంగారు పథకాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ వారు సి డబ్ల్యూ సి హౌసింగ్ బోర్డ్ కాలనీ పెదగంట్యాడ విశాఖపట్నం జిల్లాలో నిర్వహించిన రెండో ఏపీ స్టేట్ రెడ్ లిఫ్ట్ ఛాంపియన్షిప్ మరియు ఇదవ ఏపీ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ - పవరలిఫ్టింగ్ పోటీలలో 72 కేజీల విభాగంలో పీవీఎం నాగజ్యోతి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోలుగుంట ఆంగ్ల ఉపాధ్యాయిని) పాల్గొని బెంచ్ ప్రెస్ విభాగం మరియు రెడ్ లిఫ్ట్ విభాగాలు రెండింటిలోనూ ప్రథమ స్థానాలలో నిలిచి రెండు బంగారు పథకాలను సాధించారు. ఈ విజయంతో ఆగస్టు 25 నుంచి 27 వరకు ఛత్తీస్‌ఘడ్‌లో జరగబోయే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లబోతున్నారు. నాగజ్యోతి సాధించిన విజయానికి గాను గ్రామ ప్రజలు, ఆమె పనిచేసే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ అభినందించారు. ఛత్తీస్‌ఘడ్‌లో నేషనల్ స్థాయిలో జరగబోయే పోటీలలో కూడా పాల్గొని మరిన్ని ఉన్నత పథకాలు సాధించాలని ప్రజలు అభిలషిస్తున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ నన్ను ఇంతగా అభినందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెబుతూ మీ అందరి ప్రోత్సాహంతో నేషనల్స్‌లో కూడా పథకాలు సాధించి వస్తానని తెలిపారు.

భారత్ కుర్రాడు.. రష్యన్ అమ్మాయి.. హిందూ సంప్రదాయంలో పెళ్లి..!

రష్యాకు చెందిన సైనియా అనే మహిళ ఈ ఏడాది మే నెలలో భారత్‌కు వచ్చింది. రాజస్థాన్‌లోని పలు ఆలయాలను సందర్శించిన తర్వాత ఆమెకు శ్రీకృష్ణుడిపై నమ్మకం పెరిగింది. ఆ సమయంలో ఆమెకు రాజస్థాన్‌లోని బికనీర్‌లో నివసిస్తున్న మయాంక్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి అనేక ఇస్కాన్ దేవాలయాలను సందర్శించారు. ఆ క్రమంలో ఇద్దరూ ప్రేమలో పడ్డారు. సైనియాకు రాజస్థానీ సంస్కృతి బాగా నచ్చింది. దాంతో మయాంక్ ప్రేమలో పడింది.

మయాంక్ కూడా సైనియా ప్రేమలో పడ్డాడు. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 7న ఇద్దరూ మాస్కా వెళ్లి నిశ్చితార్థం చేసుకున్నారు. అనంతరం రాజస్థాన్ వచ్చారు. ఇక్కడ బికనీర్‌లో వారిద్దరూ హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. గుడిలో పైసా ఖర్చు లేకుండా ఈ పెళ్లి జరిగింది. ఈ పెళ్లి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ గారిని కలిసిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 41వ్ డ్ జ్ఞానపురంలో ఏపీఈపీడిసిఎల్ ట్రాన్స్ఫార్మర్స్ బాగోలేకపోవుట వలన తరుచుగా పవర్ సప్లై అంతరాయం కలుగుతుండటం వలన అక్కడ నివసించే ప్రజలు, ముఖ్యంగా మహిళా కాలేజ్ లలో చదువుతున్న వేలమంది విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని 41వ్ డ్ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, ఫ్రీడర్‌లు తెలియజేయగా లివిశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గత వారం రోజుల క్రితం 41వ్ డ్ పర్యటన చేసి ఆ సమస్యలను నేడు లిఏపీఈపిడిసిఎల్ సీఎండీ శ్రీ.ఎ.పృథ్వీతేజ్, ఐఎఎస్‌లి గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి తడుపరి ఆ సమస్యలను వివరించి వీలైనంత త్వరగా ట్రాన్స్ఫార్మర్స్, ఫీడర్ మెయిన్స్ లను చేంజ్ చేసి పవర్ సప్లై అంతరాయం లేకుండా చూడాలని కోరారు.

మరియు నియోజకవర్గం పరిధిలో మొట్టమొదటిగా 600కోట్లతో నిర్మాణం చేపట్టిన అండర్ గ్రౌండ్ కేబులింగ్ లో భాగంగా కొన్ని ఏరియాలలో పాత స్థంబాలు తొలిగించాలని, అలాగే కేబులింగ్ పూర్తయినానికి తప్పనిసరి గుంతలు కొన్ని పూర్తిగా క్లోజ్ చేయకపోవుట వలన ప్రజలు అక్సిడెంట్ లకు గురౌతున్నారని కావున త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఇందువిషయాలపై సీఎండీ సానుకూలంగా స్పందించి వీలయినంత త్వరగా కంప్లీట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 41వ్ డ్ వైస్సార్సీపీ నాయకులు కోడిగుడ్ల ఫ్రీడర్ హాజరయ్యారు.

స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం, పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్, జివిఎంసి ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలోని స్వాతంత్ర దినోత్సవ ఏర్పాటుతో పాటు, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఏర్పాట్లను పరిశీలిస్తూ జివిఎంసి కార్యాలయం పరిసర ప్రాంతాలలో వ్యర్థాలు లేకుండా చూడాలని జివిఎంసి ఆఫీస్ ఇంచార్జ్ సత్యనారాయణను ఆదేశించారు. తదుపరి పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు తగుసూచనలు చేశారు. అనంతరం జివిఎంసి ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ సందర్శించి మూడు ఈత కొలను లోను నీటిలో ఉన్న దుట్టిని తొలగించి పరిశుభ్రమైన నీటితో నింపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిసరాలు శుభ్రంగా ఉంచి మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేవిధంగా తీర్చిదిద్దాలన్నారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాల్ రావు, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 15వేలు ధనసహాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పెదవాల్తేర్ ఆదర్శనగర్ గ్రామంలో 24సంవత్సరాల గౌరీ శంకర్‌కు రెండు కిడ్నీలు పాడై పోవడంతో డాక్టర్స్ కిడ్నీ మార్పిడి చేయాలని చెప్పారు. ఆ విషయం తెలిసిన ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ తమ సంస్థ తరపున 15వేలు ధన సహాయం చేయడం జరిగింది. మరియు ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగా రాము మాట్లాడుతూ ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి ధన సహాయం చేయవలసిందిగా కోరారు. ఆలాగే తనకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే మేము ఎవరో తెలియకపోయినా మాకు సహాయం చేసిన లక్ష్మి గారికి మరియు ధనలక్ష్మి గారికి మా ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగా రాము గారి తో పాటు వైస్ చైర్మన్ రాగిరి రామకృష్ణ, దీకే రాము, రాజేష్ విజయ పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

ఏయూ ప్రగతి అమితమైన ఆనందాన్ని ఇస్తోంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి అమితమైన ఆనందాన్ని ఇస్తోందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాన్సాస్ టెక్నాలజీ లైసెన్సింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.అశ్వినికుమార్ అన్నారు. సోమవారం ఆయన ఏయూను సందర్శించారు. ఈ సందర్భంగా తాను చదువుకున్న హ్యూమన్ జెనిటిక్స్ విభాగం, ఐపిఆర్ సెంటర్‌లను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వచ్చిన మార్పులను, జరుగుతున్న ప్రగతిని తాను ప్రత్యక్షంగా వీక్షించానన్నారు. ఎంతో దార్శనికంగా ఆలోచన చేస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతున్న విధానాన్ని అభినందించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఐపి, స్టార్టప్ రంగాలలో ఏయూ సాధించిన అభ్యున్నతిని ప్రశంసించారు. వర్సిటీకి, విభాగానికి తన సంపూర్ణ సహకారం అదించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి విశాఖ నగరానికి మంచి పేరు తీసుకువస్తాయన్నారు.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏయూకు పూర్వవిద్యార్థులు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారన్నారు. ఐపిఆర్ పాలసీని తయారు చేసి ఇచ్చిన ఘనత ఏయూ ఐపిఆర్ సెంటర్‌కే దక్కిందన్నారు. ఇప్పటికే 15 వేలకుపైగా విద్యార్థులు ఐపి పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వర్సిటీలో ప్రతిభకు అవకాశం కల్పించడం జరుగుతోందన్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా వివరించారు. కార్యక్రమంలో ఆచార్య పద్మయ్య, డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున అశ్వినికుమార్‌ను వీసీ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

'ల్యాండ్ పూలింగ్' రైతులకు ఉచితంగా భూముల రిజిస్ట్రేషన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వేటజంగాలపాలెం గ్రామంలో ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు బదులుగా వేరే చోట ఇచ్చిన స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. సోమవారం వేట జంగాల పాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొంత మంది రైతులు మంత్రి అమర్నాథుని కలిసి ల్యాండ్ పూలింగ్ సమయంలో తమకు కేటాయించిన స్థలాలను వెంటనే ఇవ్వాలని కోరారు. దీనిపై అమర్నాథ్ మాట్లాడుతూ సదరు స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని, దీనికి సుమారు 65 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. అతి త్వరలోనే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి దీనికి సంబంధించిన అనుమతులు వస్తాయని, వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తామని అమర్నాథ్ వెల్లడించారు. అలాగే గ్రామాల్లోని పలు ప్రాంతాలలో కాలువల నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు.

ఇదిలా ఉండగా వేట జంగాలపాలెంలో సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అదేవిధంగా సుందరయ్యపేట లో 25 లక్షల రూపాయలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ను మంత్రి ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రజల జీవితాలు మెరుగుపడ్డాయని అన్నారు. విద్య, ఆరోగ్యం. వ్యవసాయ రంగాలను పూర్తిస్థాయిలో జలోపేతం చేసి గ్రామీణ ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా

నిలిచిందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, తాను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అమర్నాథ్ చెప్పారు. ప్రజల మేలుని కాంక్షించే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, స్థానిక ఎంపీటీసీ సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు

ఎన్టిపిసి ప్రమాదం పై విచారణ చేపట్టాలి

పరవాడ/ అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరవాడ ఎన్.టి.పి.సి. సింహాద్రి మహారత్న పరిశ్రమలో ఆగష్టు 10వ తేదీన కేబుల్ ట్రై లైన్ కుప్పకూలి జరిగిన భారీ ప్రమాదంలో పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు కార్మికులు ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో వైద్యం పొందుతున్నారు. ఎన్.టి.పి.సి.లో భద్రతా ప్రమాణాలు పూర్తిగా గాలికి వదిలేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. మృతులకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, గాయాలైన వారికి మెరుగైన చికిత్స అందించాలి. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి. ఈ ప్రమాదానికి కారణమైన యాజమాన్యం, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎన్.టి.పి.సి.కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేస్తుంది. ఎన్.టి.పి.సి లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు పరిహారం, భరోసా వంటివి ఏవీ సరిగా చేయకుండానే మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎటువంటి పరిహారం ఇచ్చారో బయటకు తెలియలేదు. దీనిపై పరిశ్రమ తనిఖీ అధికారి, జిల్లా ఉన్నత స్థాయి అధికారి సమగ్ర విచరణ

చేయాలని కోరుచున్నాము. ఎన్.టి.పి.సి.లో కార్మికుల భద్రత, రక్షణ, కార్మిక హక్కులు, చట్టాలు అమలు చేయడంలో లోపంవుంది. కాంట్రాక్టు కార్మికుల జీవితాలను యాజమాన్యం కూడా చులకనగా చూస్తున్నది. కావున ఎన్.టి.పి.సి లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచరణ చేసి మృతుల కుటుంబాలకి నష్ట పరిహారం చెల్లించాలి. గాయపడ్డ

వారికి మెరుగైన వైద్యం అందించాలని యాజమన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది కావున తమరు జోక్యం చేసుకొని విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జరిగే ఉద్యమానికి ఎన్టీపీసీఏ బాధ్యత వహించాలని లేఖలో గని శెట్టి కోరారు.

దేశానికి సంపద రైతన్న
భూమికి వందనం-వీరులకు వందనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశం జనాభా పెరుగుతోంది. చైనాను దాటి ముందుకు వెళుతోంది. పండకోట్లు దాటిన దేశ జనాభాకు అవసరమైన ఆహారాన్ని అందిచే వ్యక్తి మన రైతన్న. దేశ ప్రజల ఆకలి తేర్చే అపద్భాంధవుడు రైతన్న. ఇటువంటి రైతుల రుణం ఏమిచ్చి తీర్చుకోగలం. దేశానికి సైనికులు, రైతులు రెండు కళ్లవంటివారు. సైనికులు దేశ సరిహద్దులో రక్షణగా నిలబడి మన ప్రాణాలను నిరంతరం పరిరక్షిస్తుంటారు. రైతలన్న ఎండ,వాన ఎరుగక మనకోసం ఆహారాన్ని పండించే క్రతువును నిర్వహిస్తుంటారు. పిరిద్దరికీ గౌరవిస్తూ నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సరికొత్తగా 80 శాతం మిలెట్స్(చిరుధాన్యాలు), కొద్దిపాటి(20 శాతం) రంగులు ఉపయోగించి సందేశాత్మక చిత్రం తీర్చిదిద్దారు. దీనిలో నాగటి పట్టిన రైతన్న చిత్రాన్ని మిల్లెట్స్‌తో తయారు చేశారు. క్రీడన మన దేశంలో పండే చిరుధాన్యాల పంటలను నేలపై పరిచి, పంటగా చూపారు.

2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రోత్సహించాలని, చిరుధాన్యాలకుప ప్రాచుర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని, రైతును, చురుధాన్యాలను మిళితం చేస్తూ తీర్చిదిద్దిన ఈ బైవర్ణ, చిరుధాన్యాల చిత్రపటం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. దాదాపు నాలుగు రోజులుగా దీనిని తయారు చేయడానికి విజయ్ కుమార్ శ్రమించారు. ప్రధాని ఇచ్చిన పిలుపును

నినాదాన్ని సైతం దీనిలో పొందుపరిచారు. మై సాయిల్ మై కంట్రీ, సాల్యూట్ టు ది సాయిల్-సాల్యూట్ టుద బ్రేవ్' అనే సందేశాన్ని చిత్రించారు. ఈ చిత్రపటాన్ని జల్లా కలెక్టర్‌కు బహూకరించనున్నట్లు విజయ్‌కుమార్ తెలిపారు.

Sugar Free
Fitearly
నడివయస్సులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपशमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6884G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776